నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
ఆదివారం | మార్చి 31, 2024 | www.navatelangana.com

పోలీసులు విధి నిర్వహణలో నైతిక విలువలు కలిగి ఉండాలి

- పీటీసీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రాగ్య నాయక్



నవతెలంగాణ-వరంగల్

పోలీసులు విధి నిర్వహణలో నైతిక విలువ కలిగి ఉండాలని ఇన్చార్జి ప్రిన్సిపల్ రాగ్య నాయక్ అన్నారు. మామునూరు పోలీస్ శిక్షణ కళాశాల క్యాంప్ లో 862 మంది పోలీస్ కానిస్టేబుల్ ఫీల్డ్ విజిట్ కోసం సందర్శించారు. పిదవ స్టేషన్ కు సంబంధించి విధినిర్వహణలో గూర్చి తెలుసుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నేతృత్వంలో డీఎస్పీలు సతీష్, రవీందర్, వెంకటేశ్వరరావు, పాండు నాయక్, భిక్షపతి, సీఎల్ఐలు, నరేష్, అశోక్, రాజ్యలక్ష్మి, సీడిఐలు చంద్రశేఖర్, నవీన్, విజయ్, మహేష్, ఆర్ఎస్ఐలు రాజేష్, సుధాకర్, దశరథం, ఏఎల్ఐలు, సత్యనారాయణ, రాజన్‌బాబు, సుధాకర్ పాల్గొన్నారు. అనంతరం కాకతీయ హాల్‌లో మహిళ పోలీసులకు విధినిర్వహణలో నైతికత అనే అంశం పై పీఆర్ఓ రామాచారి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ డాక్టర్ సుధీర్, ఫార్మసిస్ట్ వెంకటేశ్వర్లు, సిసి రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఈ-సేవా కేంద్రాల్లో పన్నులు చెల్లించవచ్చు

- బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్

నవతెలంగాణ-వరంగల్

వాల్య పరిధిలోని పలు ఈ-సేవా కేంద్రాల్లో నేడు పన్నులు చెల్లించవచ్చునని బల్దియా అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషనర్ ఆదేశం మేరకు పన్నులు చెల్లించవచ్చునని సూచించిన నేపథ్యంలో బల్దియా హనుమకొండ పరిధిలోని 6 ఈ-సేవా కేంద్రాలు, వరంగల్ పరిధిలో 6 ఈ-సేవా కేంద్రాలు నేడు ఆదివారం యధావిధి గా పని చేస్తాయని, ఆర్థిక సంవత్సర ముగింపు రోజైన బల్దియాకు చెందిన రెవెన్యూ సిబ్బంది ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉంటారని వారికి కూడా నేరు గా పన్నులు చెల్లించవచ్చునన్నారు. అంతే కాకుండా డిజిటల్ ప్లాట్ ఫామ్స్ ద్వారా కుడా పన్నులు చెలించవచ్చుని తెలిపారు.

ఐద్వాలో ఫుడ్ వర్కర్స్ చేరిక

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ నగరంలో రాజు హోమ్ ఫుడ్ తయారీ సెంటర్‌లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం సభ్యత్వాన్ని హోంఫుడ్ వర్కర్లతో మాట్లాడి స భ్యులుగా చేరారని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల తెలిపారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ ఐద్వాలో సభ్యుల సంఖ్య పెంచి మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్‌జిల్లా కార్యదర్శి శైలజ,మంజుల, భాగ్య పాల్గొన్నారు.

ప్రమాదంలో పారిశుధ్య కార్మికురాలికి గాయాలు

నవతెలంగాణ-వరంగల్



జీడబ్ల్యుఎంసీ 15వ డివిజన్‌లో పారిశుద్ధ కార్మికురాలి గా విధులు నిర్వహిస్తున్న తడుగుల సంపూర్ణ శనివారం ఉదయం 5 గంటలకు గొర్రెకుంట క్రాస్ అపర్ణ అపార్ట్‌మెంట్‌కి ముందు హాజరు వేసుకొని విధులకు వెళుతున్న క్రమంలో వీరి ద్విచక్ర వాహనాన్ని వేగంగా వస్తున్న లారీ ఢీకొంది. కార్మికురాలికి రెండు కాళ్లు విరిగిపోగా ఆమెతోపాటు ఉన్నటువంటి అతనికి స్వల్పంగా గాయాలు కాగా వీరిని ప్రథమ చికిత్స నిమిత్తం గార్డియన్ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన కార్మికురాలిని మున్సిపల్ జేఏసీ (ఓఎస్) యూనియన్ నాయకులు (ఐఎన్టీయూసి) పుల్లా రమేష్ అధ్యక్షులు, (సిఐటీయూ) జన్ను ప్రకాష్ వర్కింగ్ ప్రెసిడెంట్, పాశం రవి యాదవ్ గ్రేటర్ సంఘం అధ్యక్షులు సందర్శించి వారిని పరామర్శించారు.

ముస్లీంలకు ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-రాయపర్తి



పవిత్రరంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్‌విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండలకేంద్రంలోని మసీదులో బిల్లా ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందులో ముఖ్య అతిథిగా ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్‌రావు పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల ఉపాధ్యక్షుడు ఎండీ.నయీమ్, బీసీ సెల్ అధ్యక్షులు చెవ్వు కాశీనాథం, కో-ఆప్షన్ మెంబర్ అశ్రఫ్ పాషా, ముద్రబోయిన సుధాకర్, పోగులకొండ వేణు, సదర్ హుస్సేన్, అక్బర్, అప్సర్ పాషా, మోహినొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ లో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం శనివారం వడ్లకొండకు చెందిన హనుమాన్ ట్రేడర్ యజమాని జుట్టుకొండ సుధాకర్ సతీమణి సుజారాణి, కుమారుడు రోమేష్ తమ వంతు సహాయంగా విరాళం రూ.65,116లు మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్ కు అందజేశారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన అనిల్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి



సీఎం రేవంత్ రెడ్డిని శనివారం కాంగ్రెస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు, పర్వతగిరి మండలానికి చెందిన పిన్నింటి అనిల్ రావు సీఎం నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనిల్ రావు జిల్లా లో జరుగుతున్న రాజకీయ పరిణామాలను వివరించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థిని మాత్రమే అధిక మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీనీ మరింత బలోపేతం చేయడానికి అందరం కలిసికట్టుగా కృషి చేస్తామని సీఎంకు చెప్పారు. ఆయన వెంట జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కీర్తినగర్‌లో సెల్‌టవర్ ఏర్పాటు నిలిపి వేయాలి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ పరిధి 16 డివిజన్ కీర్తినగర్‌లో వేదవ్యాస ఉన్నత పాఠశాల దగ్గర కొత్తగా నిర్మిస్తున్న సెల్ టవర్ నిలిపి వేయాలని స్థానికులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి ఇళ్లు కట్టుకొవాలని ప్లాట్లు కొనుక్కున్న తరువాత ఇక్కడ సెల్ టవర్ ఏర్పాటు చేయడం అత్యంత దారుణమన్నారు. సెల్‌టవర్ ఏర్పాటును విరమించుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. రేడియేషన్ ప్రభావం అధికంగా ఉంటుందని, అందువల్ల విద్యార్థులు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉంటదని అ న్నారు. ఎలాగైనా టవర్ నిర్మాణం ఆపాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఏప్రిల్ 5 నుండి కబడ్డీ గ్రామీణ క్రీడోత్సవాలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో ఏప్రిల్ 5 నుండి 7 వరకు బాబు జగ్జీవన్ రామ్ యూత్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యం వరంగల్ ఉమ్మడి జిల్లా కబడ్డీ గ్రామీణ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడల్లో గెలిచిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.20,116లతో పాటు షీల్డ్, ద్వితీయ బహుమతిగా రూ.15,116లు, షీల్డ్, తతీయ బహుమతిగా రూ.10,116లతో పాటు షీల్డ్, అలాగే నాలుగవ బహుమతి రూ.8,116లు షీల్డ్ తో ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు.

ఎంట్రీ ఫీజు రూ.500లు చెల్లించాలని తెలిపారు. పూర్తి వివరాలకు 8008200905, 9705138125, 9100201192 ఫోన్ ద్వారా సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ప్రభుత్వ ఉద్యోగులందరికీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొనేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పీ. ప్రావీణ్య అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సౌకర్యంపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స మీక్షించారు.

ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ శ్రీనివాస్, ఆర్డీఓ కష్ణవేణి, సంబంధిత అధికారులు కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 14వేలమంది ప్రభుత్వఉద్యోగులు ఉన్నారని, వారికి ఏప్రిల్ 3వ తేదీ వరకు జరిగే శిక్షణ తరగతుల్లో శిక్షణ కేంద్రాల వద్ద విధిగా వారి నుండి ఇంతకుముందు అందించిన పోస్టల్ బ్యాలెట్ ప్రి ప్రింటెడ్ ఫామ్‌తోసహా వారి ఎపిక్‌కార్డు జత చేసి శిక్షణ కేంద్రంలో అందిం చాలన్నారు. సాధ్యమైనంత వరకు ఉద్యోగి ఓటరుగా నమోదైన ప్రాంతంలోనే ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రీ ప్రింటెడ్ ఫామ్‌లో పేరు ఎంప్లాయ్ కోడ్, ఎపిక్ కార్డ్ తప్పులుంటే వెంటనే ట్రైనింగ్‌సెంటర్ల బాధ్యుల దృష్టికి తీసుకువచ్చి సరిచేసుకోవాలన్నారు.

మహిళ హత్య కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్ : ఈస్ట్‌జోన్ డీసీపీ

నవతెలంగాణ-నర్సంపేట





మహిళా హత్యకేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టుచేశారు. శనివారం పోలీసుస్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ హత్య సంఘటనను వెల్లడించారు. దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన వెంగళ సుప్రియ (27) అనే మహిళ తనభర్త రాజ్‌కిరణ్, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నారు. రాజ్ కిరణ్ హనుమకొండలో బజాజ్ ఎలక్ట్రానిక్‌లో గుమాస్తా ఉద్యోగంచేస్తున్నాడు. సుప్రియ పరిచయస్తుడు ములుగుజిల్లా కేంద్రంలోని బలిజవాడకు చెందిన తాటిపల్లి శశికాంత్ హైదరాబాదులో స్విగ్గిలో జాబ్‌చేస్తూ అదే జిల్లా జగ్గన్నపేట మండలం సారంగపల్లి గ్రామానికి చెందిన అజ్మీరా శిరీషతో కలిసి సహజీవనం చేస్తున్నాడు. నెలరోజుల క్రితం తన అనారోగ్య కారణాలతో సుప్రియ తన స్నేహితుడు శశికాంత్‌కు ఫోన్ చేసి బాగోగులను అడిగి తెలుసుకొంది. ఈ ఫోన్‌చేసిన విషయంలో సహజీవనం చేస్తున్న శిరీష, శశికాంత్‌ల నడుమ అపార్థం చోటుచేసుకుంది. ఇటీవల ఇద్దరు కలిసి ద్వి చక్రవాహనంపై మైసంపల్లి గ్రామానికి చేరుకొని ఇంటిలో ఒంటరిగా ఉన్న సుప్రియను హెచ్చరించారు. ఇరువురు నడుమగొడవ జరిగింది. సుప్రియ ఒంటిపై ఉన్న బంగారం ఆభరణాలు గమనించారు. అక్కడి నుంచి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లారు. ఈ నెల 23న సుప్రియ భర్త రాజ్‌కిరణ్ లేని మధ్యాహ్నం సమయంలో హైదరాబాద్ నుండి ద్విచక్ర వాహనంపై వచ్చి సుప్రియ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు లాక్కొనే ప్రయత్నం చేశారు. పెను గులాట జరగగా సుప్రియను విచక్షణ రహితంగా కొట్టి గొంతును నులిమి హత్యచేసి ఒంటిపైఉన్న బంగారం తీసుకొని అక్కడి నుంచి పరారయ్యారు.

హైదరాబాద్ చేరుకొని ఏఎస్.రావు నగర్ బీమాగోల్డ్ కంపెనీలో పుస్తెలతాడు, రింగును కరిగించి నిందితులు శిరీష, శశికాంత్ రెండు గోల్డ్ చైన్‌లను చేయించారు. అపహరించిన జత కమ్మలను కరిగించి శిరీష కొత్తడిజైన్‌లో కమ్మలను చేయించుకున్నది. మిగిలిన ఆభరణాలను అమ్ముకోవడానికి శనివారం ఖానాపురం మండలంలో తెలిసిన వారి దగ్గరికి వస్తున్నారు. జాతీయ రహదారిపై పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా భయపడి చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు అప్రమత్తమై పట్టుకున్నారు. ఈ ఇద్దరిని విచారించగా హత్యకు సంబంధించిన నేరాన్ని అంగీకరించారు. నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో రిమాండ్ కు పంపించారు. నిందితులవద్ద పుస్తెల తాడు స్థానంలో (రెండు బంగారు గొలుసులు), ఒక జత చెవిపోగులు, ఒక ఉంగరం, రెండు బంగారు పుస్తెలు, నాలుగు బంగారు పూసలు,ఒక గొట్టం,ఒక జత వెండి పట్టీలు, హోండాషైన్ బైక్, మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ కిరణ్ కుమార్, దుగ్గొండి సీఐ రాజగోపాల్ గౌడ్, ఎస్సై పరమేష్, ఖానాపూర్ ఎస్సై రఘుపతి పాల్గొన్నారు.

రైతు రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం : ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-రాయపర్తి



రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుం దని కాంగ్రెస్‌పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. తదుపరి కొలనుపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలు సుమారు 50మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆమె వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు దశాబ్దాల తరబడి నాణ్యతగా ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్‌లకు కక్కుర్తిపడి నిర్మించిన ప్రాజెక్టులు నెలలు గడవకముందే శిథిలావస్థకు చేరడం శోచనీయం అని ఎద్దేవా చేశారు. గతం నుండి ప్రస్తుతం వరకు రైతులను ఆదుకున్న ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ అన్నారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేయడం తథ్యమని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. పిదప కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు మాచర్ల ప్రభాకర్, మచ్చ నీలయ్య, నర్సిరెడ్డి భాస్కర్, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలో ఇండ్లు లేని పేదలు భూ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఎంసీపీఐ (యు) కాశీబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి పరిమళ గోవర్ధన్ రాజ్ పిలుపునిచ్చారు. శనివారం కాశిబుగ్గలో నిర్వహించిన సమావేశంలో గోవర్ధన్ రాజు మాట్లాడుతూ వరంగల్ నగర చుట్టుపక్కల వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోని అధికారులు పేదలు వేసుకున్న గుడిసెలను మాత్రం పోలీసుల సహాయంతో దౌర్జన్యంగా తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వమే ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఉచితంగా ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కట్టించాలన్నారు. లేనియెడల ఎంసిపిఐ ఆధ్వర్యంలో భూపోరాటాలు నిర్వహించిపేదలకు భూములు పంచుతామ న్నారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ (యు) నాయకులు పరిమళ, శ్రీలత, అన్న బోయిన ప్రేమలత, అంగడి అనూష, ఓని రేణుక, శిరీష, దేవి, వెంకటేష్, సుధీర్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించాలి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ 14 డివిజన్ కొత్తపేట సమీపంలోని ఎస్ఎస్ఆర్ హాస్పిటల్, ఎస్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌ల నుండి రూ.3.53 లక్షల వ్యాపార పన్నును వసూలు చేసినట్లు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్.ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారం చేసే ప్రతి ఒక్కరూ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకోవడం వల్ల తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొనడానికి బ్యాంకుల నుంచి రుణాలను పొందవచ్చని శానిటరీ ఇన్‌స్పెక్టర్ అన్నారు.



ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు

నవతెలంగాణ-శాయంపేట



వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని మాజీ సర్పంచ్ కందగట్ల రవి అన్నారు. శా యంపేట ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ తన తల్లిదండ్రులు బాసాని కైలాసం, కనకమహాలక్ష్మి, భార్య బాసాని రమాదేవి స్మారకా ర్థం చలివేంద్రాన్ని అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేయగా మాజీ సర్పంచ్ చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామల రవీందర్, బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, వెంకటపతి, రాజు, మారపల్లి రవీందర్, బాబు పాల్గొన్నారు.

మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆత్మకూరు



మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామారంలో జరిగింది. స్థానిక ఎస్సై రాజేష్‌రెడ్డి కథనం ప్రకారం మండలంలోని కామారం గ్రామానికి చెందిన ఎలగొండ పరమేశ్వర్ (28) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తూ మద్యానికి బానిసగామారి జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి ఇంటిలో ఎవరు లేని సమయం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని తల్లి ఎలగొండ మాధవి ఫిర్యాదులో తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కారు ఢీకొని బాలుడు మృతి

నవతెలంగాణ-ఖానాపురం

అతివేగంగా వస్తున్న కారు ఢీకొట్టడంతో బాలుడిని ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలోని బుధ రావుపేటలో చోటుచేసుకుంది. ఎస్సై రఘుపతి అందించిన వివరాల ప్రకారం ఎస్‌కే.ఉబేదుల్లా (10) శుక్రవారం సాయంత్రం నమాజ్ పూర్తి చేసుకొని ఇఫ్తార్ విందులో పాల్గొనేందుకు రోడ్డు దాటే క్రమంలో అతివేగంగా వస్తున్న కారు బాలుడిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బాలుని తలకు, నడుముకు తీవ్ర గాయాలు కాగా గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బాలుడు మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ వెంకటాచారిగా గుర్తించినట్లు వివరించారు.

మొరం మాఫియాను అడ్డుకున్న గ్రామస్తులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్లు పరిధిలోని సాకరిబోడు సమీపంలోని గుగులోతు తండా వద్ద భద్రకాళి స్టోన్ క్రషర్‌కు చెందిన యజమాని కళ్యాణ్‌కుమార్, మరికొంతమంది మొరం మాఫియాకు చెందిన వ్యక్తులు అసైన్డ్ భూమిలో అక్రమంగా టిప్పర్‌లతో తరలిస్తున్న క్రమంలో రైతులు గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య చాలా సేపు వాగ్వివాదం జరిగడంతో రైతులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ టి.వెంకటస్వామి కి వినతి పత్రం అందజేశారు. అనంతరం రైతులు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఈ మొరం దందా గత కొంతకాలంగా సాఫీగానే కొనసాగుతుందని, బీఆర్ఎస్‌కు చెందిన వారే ఈ దందాకు పాల్పడుతున్నారని చెప్పారు. గతంలో కూడా గ్రామం లోని దస్‌మెట్టు గుట్ట, పెద్దగుట్ట, సాకరిగుట్టల నుండి జేసీబీలతో భారీగా మొరాన్ని ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేసి లక్షల్లో డబ్బులు దండు కున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఇదేమిటని ఖరాఖండిగా నిలదీసి ప్రశ్నిస్తే మాకు అనుమతి ఉందని చెబుతున్నారన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు తెలియజేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఏది ఏమైనా మోరందందాను నియంత్రించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.

ఎలాంటి అనుమతి ఇవ్వలేదు : టి.వెంకటస్వామి, తహశీల్దార్

ఏనుగల్ పరిధిలోని సాకరీ బోడు కు అక్రమ మొరం తవ్వకాలపై 'నవతెలంగాణ' స్థానిక తహశీల్దార్ ను వివరణ కోరగా నేను ఎలాంటి అనుమతి ఇవ్వలేదని, వెంటనే సదరు వ్యక్తులపై రెవెన్యూ అధికారుల, సిబ్బందితో విచారణ జరిపిస్తానన్నారు. సంబంధిత ఏడీ మైనింగ్ అధికారుల పరిధిలోకి వస్తుందని చెప్పారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేశాం

నవతెలంగాణ-ఖానాపురం



మండల రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పని చేసిందని ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 65వ మహాజనసభ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతుల అభివద్ధి కోసం ప్రాథమిక సహకార సంఘం ముందు వరసలో నిలబడి పనిచేస్తుందన్నారు. పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ అందలేదని రైతులకు అవసరమైన యూరియా, ఫర్టిలైజర్ సంబంధించి రైతులకు అందుబాటులో ఉంచామని అన్నారు. పీఏసీఎస్ అభివృద్ధికి మండల రైతులు సహకరిస్తున్నందుకు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఆంజనేయులు, వైస్‌చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, డైరెక్టర్స్ అశోక్, భాగ్యలక్ష్మి, కుమార స్వామి, లక్ష్మణ్, రమేష్, అచ్యుతం, రవీందర్‌రావు, రైతులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి పరామర్శ

నవతెలంగాణ-రాయపర్తి



రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధును కొండూరులో శనివారం బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు పరామర్శించి కార్యకర్తలకు అండగా నిలుస్తామన్నారు. ప్రతి కార్యకర్త తమ కుటుంబ సభ్యులతో సమానం అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కపడుకుంటా అని తెలిపారు. ఈ పరామర్శలో జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, నాయకుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయం ఏకశిల జంక్షన్

నవతెలంగాణ-వరంగల్



జీడబ్ల్యుఎంసీ పరిధిలోని 15వ డివిజన్ గొర్రెకుంట నుండి వరంగల్ గ్రెన్ మార్కెట్ యార్డ్ కి వెళ్ళే మార్గం ఏకశిలా జంక్షన్ వద్ద ప్రమాదాలకు నిలయంగా మారింది. గడిచిన ఐదేళ్లలో 30 పైగా కుటుంబాలు ఈ ఏకశిలా జంక్షన్ వద్ద జరిగిన ప్రమాద బాధితులుగా మారారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొర్రెకుంట గ్రామవివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులుపై అధికారులకు విషయాన్ని తెలియపరిచినా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రమాదాలు జరగకుండా ఏకశిల జంక్షన్ వద్ద చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

జంక్షన్ వద్ద ప్రమాదాలను నివారించాలి : నమిండ్ల చిన్నస్వామి



ప్రభుత్వాలుమారినా గొర్రెకుంట ఏకశిల జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగి పోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకుని ఏకశిలా జంక్షన్ ను విస్తత పరిచి రోడ్డుకు ఇరువైపులా ప్రమాద సూచికలు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి.

బొడ్డు సునీతకు కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ బొడ్డు సునితకు కేటాయించాలని కోరుతూ ట్రై సిటీస్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం కాజీపేట, వరంగల్, హసన్‌పర్తి కేంద్రాల నుంచి క్రైస్తవులు పెద్దఎత్తున రన్ ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని హనుమకొండ బాపిస్ట్ చర్చ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున క్రైస్తవులు బొడ్డు సునీతకు టిక్కెట్ ఇచ్చే బాధ్యత మీది గెలిపించుకునే బాధ్యత మాది అనే ప్లకార్డులు చేత పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ దళిత క్రైస్తవురాలు బొడ్డు సునీత కే కేటాహించాలని డిమాండ్ చేశారు.

ముగిసిన ఎర్రగట్టు వెంకన్న హుండీ లెక్కింపు : జాతర ఆదాయం రూ.12.93 లక్షలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించిన ఎర్రగట్టు వెంకన్న జాతర హుండీ లెక్కింపు శుక్రవారం చీఫ్ ఫెస్టివెల్ ఆఫీసర్, వేయి స్తంబాల దేవాలయం కార్యనిర్వాహణ అధికారి కట్కూరి వెంకటయ్య సమక్షంలో దేవస్థానంలో ఆలయంలో నిర్వహించారు. ఎర్రగట్టు దేవస్థానం ఆలయ కార్యనిర్వహణ అధికారి కిషన్‌రావుతో పాటు 14 మంది జాతర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హుండీ లెక్కింపు కార్యక్రమంలో జాతర ఆదాయాన్ని ఈవో కిషన్‌రావు ప్రకటించారు. హుండీ ఆదాయం రూ.4,18,449లు రాగా వివిద వేలములు, ప్రత్యేక దర్శనాలు, ఇతర ఆదాయం ద్వారా ఈ సంవత్సరం జాతర ఆదాయం రూ.12,83,713 వచ్చినట్లు తెలిపారు. గత జాతర ఆదాయం రూ.12,57,338 కాగా ఈ సంవత్సరం జాతర ఆదాయం గత జాతర కంటే రూ.26,375లు పెరిగినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కిషన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, సిబ్బంది రామక్రిష్ణరావు, శ్రీధర్, నీలి కుమారస్వామి, రమేష్, శ్రీధర్, రాజు, రాజేందర్, శ్రీను, సుభద్ర, చంద్రయ్య, జాతర ఉత్సవ కమిటీ సభ్యుల ఆరెల్లి వెంకటస్వామి, కనపర్తి రాజు, వింజమూరి రమణ, వేల్పుల సదానందం, పెద్దమ్మ రమేష్, మూల నరోత్తంరెడ్డి, అల్లం సాయిచరణ్ పటేల్, పెనుగుల అశోక్ కుమార్, సంగాల ప్రశాంత్‌కుమార్, చల్ల సుమంత్ యాదవ్, అటికం శ్రీనాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గొర్ల పంపిణీపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలి

జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగ్యయ్య

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ప్రభుత్వం గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ విషయంపై స్పష్టతనివ్వాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. మండలంలోని కొత్తకొండలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు గొర్రెలు పంపిణీ చేస్తామని డీడీలు తీసుకొని కొద్ది మందికి మాత్రమే గొర్రెలు ఇచ్చిందన్నారు. జిల్లాలో 1079 మంది డీడీలు తీసినా గొర్రెలు పంపిణీ చేయకుండా దాటా వేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రూ.2లక్షల నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చిందని పార్లమెంట్ ఎన్నికలలోపే నగదు బదిలీ చేయాలని కోరారు. ప్రమాదవశాత్తు గొల్ల కురుమలు మరణిస్తే రూ.10 లక్షలు, చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారి నారాయణ, గంటే సమ్మయ్య, వేల్పుల రమేష్, చిగుర్ల చేరాలు, జిల్లా సహాయ కార్యదర్శులు బండారి పర్వతాలు, పోటు రాజకుమార్, మేకల సాంబరాజు, గోదల సంపత్, నాయకులు కుమార్, సాంబరాజు, కుమారస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-నడికూడ



మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు నో బ్యాగ్‌డే సందర్భంగా హెచ్‌ఎం అచ్చ సుదర్శన్ రైల్వే గేట్ల వద్ద జరిగే ప్రమాదాలను నివారించేందుకు విద్యార్థులకు ప్రత్యక్షంగా నాటకీకరణం ద్వారా చూపించి ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలోనే రైల్వే ట్రాక్‌ను ఏర్పాటు చేసి, విద్యార్థులను ఒక ట్రైన్‌గా, తోటి విద్యార్థులను ట్రైన్ వస్తున్నప్పుడు గేట్ దాటుతున్నట్టుగా నాటకీకరణతో ప్రమాదాలు జరుగుతున్న తీరును కళ్లకు అద్దం పట్టే విధంగా చేయించారు. ట్రైన్ వస్తున్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఇలా ప్రత్యక్ష బోధన కలిగించడం ద్వారా విద్యార్థుల్లో జీవితాంతం మర్చిపోకుండా ఉండే విధంగా ఉపయోగపడడమే కాకుండా రైల్వే గేట్ల వద్ద జరిగే ప్రమాదాలను వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తారన్నారు. నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్స్ తీసుకువెళ్లడం, అదేవిధంగా ప్రత్యక్ష అనుభవాన్ని విద్యార్థుల్లో కలిగించడం హెచ్‌ఎం అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి చేస్తున్నారు.

ఎమ్మార్పీఎస్ సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-దామెర

ఏప్రిల్ 1న పరకాలలో నిర్వహించే ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సదస్సును మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇంచార్జీ మంద రాజుమాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1న జరిగే సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతల రమేష్, శంకర్ మాదిగ, దామెర మండల అధ్యక్షుడు గజ్జి మధుకర్, గోవిందు రవికుమార్‌మాదిగ, చిలువేరు సూర్య కిరణ్, గజ్జి ప్రదీప్ మాదిగ, వడ్డేపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల పట్ల ప్రజలకు అవగాహన

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రాబోయే ఎంపీ ఎన్నికల పట్ల మండలంలోని దామర గ్రామ ప్రజలకు ఎస్ఐ గోదారి రాజకుమార్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి వివాదాలకు తావు లేకుండా, ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తమకు ఇష్టం ఉన్న పార్టీకి ఓటు వేసుకోవచ్చు. ఇతరులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయకూడదన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టాలంటే, ప్రజలు ఇతరులకు ఓటిపి నంబర్ చెప్పకూడదన్నారు. ఈ మధ్యకాలంలో రైతులకు లోన్లు ఇస్తామంటూ, ఇంకా వేరే విధంగా ప్రభుత్వం నుండి ఫోన్ చేస్తున్నామంటూ ఫోన్లు వస్తాయని, ఇతరులకు ఎట్టి పరిస్థితుల్లో ఓటీపీ నెంబర్ చెప్పకూడదన్నారు. ఒకవేళ సైబర్ క్రైమ్ నేరం జరిగిన వెంటనే, పోలీసులకు చెబితే 24గంటల్లో పట్టుకునేందుకు వీలుంటుంది అన్నారు. ఈ సమావేశంలో కానిస్టేబుల్ విటల్, సిబ్బంది కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రసాయనపు నీరుతాగి 15 మేకలు మృతి

నవతెలంగాణ-శాయంపేట

అరటి తోటకు యూరియా, ఫ్లోరోఫిఫ్టీ కలిపిన నీటిని డ్రిప్ ద్వారా అందించేందుకు రసాయనాన్ని డ్రమ్ములో తయారు చేసుకోగా మేకలు రసాయనాలు కలిపిన నీరుతాగి 15 మేకలు అక్కడికక్కడే మత్యువాత పడిన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన మేకల కాపర్లు జక్కుల సాంబయ్య, బొంతల పోశాలు, కుమారస్వామి రోజు మాదిరిగానే తమ మేకలను కొత్తగట్టు సింగారంలోని కంచెలో మేపుకొని మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఇంటికి తోలుకొని వస్తుండగా, శాయంపేట గ్రామ శివారులోని రైతుకు చెందిన అరటితోట సమీపంలో డ్రమ్ములో రసాయనాలు కలిపిన నీటిని 15 మేకలు తాగి అక్కడికక్కడే దుర్మరణం చెందాయి. జక్కుల సాంబయ్య కు చెందిన 10మేకలు, బొంతల పోషాలు 3, బొంతల కుమారస్వామికి చెందిన 2 మేకలు మరణించాయి.

విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు మారపల్లి రవీందర్, చింతల రవిపాల్, రాజేందర్ లు సందర్శించి గొర్రెల మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులను ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.



కాంగ్రెస్ పార్టీ ఖాతాలు స్తంభింప చేయడం దుర్మార్గం





నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ ఎలక్టోరల్ బాండ్లను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఫ్రీజ్ చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. తమ పార్టీ ఆర్థిక మూలాలను ధ్వంసం చేసి, ఎన్నికల్లో పోటీ చేయకుండా తమ పార్టీని నిర్వీర్యం చేస్తున్నారని బిజెపిపై మండిపడ్డారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ జాతీయ రహదారి 163పై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఖాతాలు ఫ్రీజ్ చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టి నిర్వీర్యం చేయాలనే బిజెపి కుట్ర చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మహాకూటమి అత్యధిక ఎంపీ స్థానాలు గెలిచి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆకాంక్షించారు. అనంతరం పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నాను విరమింప జేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలతరజనీకర్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజుగౌడ్, ఎంపీ టీసీల ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ, మాజీ ఎంపీపీలు గోపు మల్లికార్జున్, ముద్దం సాంబయ్య, ఎంపిటిసిలు, సొసై టీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ సర్పంచ్‌లు కంచె రవికుమార్, పర్వతగిరి రాజు, బోరిగం స్వామి, రేవూరి జయపాల్‌రెడ్డి, తనుగుల సందీప్, అలువాల రవి, ఎంకతాల రవిందర్, అంబటి రాజస్వామి, బిక్షపతి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన

నడికుడ : కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయడం బ్రిటిష్ వారి వల్ల కూడా కాలేదు బీజేపీతో అవుతుందా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి డాక్టర్ మలహాల్‌రావు, ఎంపిటిసి పర్నెం శ్రీలత-మల్లారెడ్డి, మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, మాజీ జెడ్పిటిసి పాడి కల్పన ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ సదానందం, అప్పం కుమారస్వామి, పెద్దబోయిన రవీందర్ యాదవ్, బైరపాక భద్రయ్య, జుంకాజువ్వ కుమారస్వామి, మనోహర్, దేవ్ రమేష్, ఓదెల రవి, బళ్ల రమేష్, దామోదర్, గడల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో విద్యారంగం విధ్వంసం : ఆకునూరి మురళీ

- వామపక్ష, బహుజనవిద్యార్థి, పజాస్వామిక, శక్తులు ఐక్యం కావాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ 10 సంవత్సరాల పాలనలో దేశ విద్యారంగం పూర్తి విధ్వంసానికి గురైందని, ఫలితంగా దళిత గిరిజన బడు గు బలహీన ముస్లింమైనార్టీ వర్గాల విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యకు దూరమవుతు న్నారని, విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి వామపక్ష, బహుజన విద్యార్థి, లౌకిక, ప్రజాస్వామిక శక్తులు ఐక్యంగా పోరాడాలని రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళీ పిలుపునిచ్చారు. శనివారం కాకతీయ యూనివర్సిటీలోని ఎకనామిక్స్‌విభాగంలో వామపక్ష, బహుజన విద్యార్థి సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆకునూరి మురళి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అదానీ, అంబానీ లాంటి ప్రైవేట్, కార్పొరేట్ల అభివృద్ధి పట్ల ఉన్న ఆసక్తి, ప్రభుత్వ విద్యారంగ అభివద్ధి పట్ల లేదన్నారు. దేశంలోని విద్యార్థి, యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద న్నారు. విద్యారంగంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలు దేశ విద్య, వ్యవస్థను పూర్తిగా కాషాయీకరించే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. నూతన జాతీయ విద్యా విధానం-2020 అమలు ఫలితంగా విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానం కొరవడి, కుల, మత విద్వేషాలు రగిలే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దక్పథంతో కూడిన ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను అలవర్చుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఓయూ ప్రొఫెసర్ పద్మజాషా, సోషల్ డెమోక్రటిక్ ఫోరం రాష్ట్ర నాయకులు పృథ్వీ, సామాజిక ఉద్యమకారిని నిర్మల, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి పి.మహేష్, ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీల ఇన్చార్జి రహమాన్, పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేయూ పొలిటికల్ సైన్స్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా డాక్టర్ గడ్డం కృష్ణయ్య



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేయూ పొలిటికల్ సైన్స్ విభాగపు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కష్ణయ్యను నియమిస్తూ కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొఫెసర్ రామచంద్రం నుంచి కాంట్రాక్ట్ అధ్యాపకులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య బాధ్యతలు స్వీకరించారు.

ఎండతీవ్రతకు వృద్ధుడు మృతి

నవతెలంగాణ-ఆత్మకూరు



ఎండతీవ్రతకు ఓ వృద్ధుడు మరణించిన సంఘటన ఆత్మకూరు మండల కేంద్రంలో జరిగింది. మండలంలోని కామారం గ్రామానికి చెందిన ఎలగొండ సాంబయ్య (75) పెన్షన్ కోసం ఎండలో ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ వద్దకు కాలినడకన వచ్చాడు. ఎండవేడికి బిపి తగ్గడం వల్ల మతి చెందాడని స్థానికులు తెలిపారు. మతుడికి భార్య సరోజన ఉన్నట్లు తెలిపారు.

ముగిసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లాలో శనివారం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. శనివారం హనుమకొండ జిల్లాలోని 67 పరీక్ష కేంద్రాల్లో జరిగిన సాంఘిక శాస్త్రం పరీక్షలో రెగ్యులర్ విద్యార్థులు 1232 మంది గాను 12018మంది విద్యార్థులు హాజరయ్యారని 99.88 శాతం హాజరు నమోదైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై తెలిపారు. జిల్లా ప్రభుత్వ పరీక్షల కమిషనర్ 9 పరీక్ష కేంద్రాలు, నాలుగు ఫ్లయింగ్‌స్క్వాడ్ 21 పరీక్షా కేంద్రంలు మొత్తం 30 పరీక్ష కేంద్రాలు సందర్శించినట్లు తెలిపారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-శాయంపేట

వేసవికాలంలో గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేష్ అధికారులకు సూచించారు. మండలంలోని గంగిరేణిగూడెం, సూర్యనాయక్ తండ, ఆరేపల్లి, కాట్రపల్లి, రాజుపల్లి గ్రామాలలో శనివారం మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేష్ సందర్శించి పరిశీలించారు. అధికారులకు పలుసలహాలు, సూచనలు చేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. గ్రామాల్లో ఉన్నటువంటి చేతి పంపులను వాడకంలోకి తీసుకువచ్చేలా చూడాలని పంచాయతీ కార్య దర్శులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 24 గ్రామాలలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మిషన్ భగీరథ నీటిని ప్రతి ఇంటికి అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిఈఈ చంద్రునాయక్, ఏఈఈ ఎన్.వెంకటేష్, ఎంపీడీవో ఫణిచంద్ర, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సీఎం రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వెంకట్రాం నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఎన్నికల హామీలను ఒక్కొక్కటి నెరవేర్చడంతో పాటు గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తంగా మారిస్తే దానిని సరిదిద్దుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధిపై తన మార్కు చూపించిన నేత రేవంత్‌రెడ్డి అని కొనియాడారు.



తగ్గింపు స్వభావంతో హెచ్చింపు జీవితం

- రెవరెండ్ డాక్టర్ సంగాల పాల్సన్ రాజు

నవతెలంగాణ-ధర్మసాగర్



యేసుక్రీస్తును మాదిరికరంగా తీసుకొని ప్రతి ఒక్కరు తనని తాను తగ్గించుకున్నట్లయితే జీవితంలో హెచ్చించబడతారని కరుణాపురం క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ ఫౌండర్, అంతర్జాతీయ ప్రసంగీకులు, ప్రవక్త రెవరెండ్ డాక్టర్ సంగాల పాల్సన్ రాజు అన్నారు. మండలంలోని కరుణాపురంలో సొసైటీ ఆఫ్ క్రైస్ట్ జనరల్ సెక్రటరీ రెవరెండ్ డాక్టర్ జయప్రకాశ్ గోపు అధ్యక్షతన జరిగిన శిష్యుల పాదాలు శుద్ధిచేసేకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో సమాజంలో హెచ్చింపు గుణం గర్వంగా ఉండే స్వభావంతో, సమాధానం కోల్పోవడం జరుగుతుందన్నారు. శాంతి స్థాపన కోసం యేసుక్రీస్తు చూపిన తగ్గింపు స్వభావం చాలా గొప్పదని వివరించారు. ఈ సందర్భంగా మే 3 నుండి 7 వరకు జరిగే ప్రార్థన పండుగల పోస్టర్ ను పాల్సన్‌రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మత్యాస్ రెడ్డి, జయపాల్ రెడ్డి, సంగాల యిర్మియా,డాక్టర్ ప్రదీప్, జయాకర్, రవిపాల్ బ్రదర్స్, సిస్టర్స్, వాలంటీర్ భారీ సంఖ్యలో విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు కాంగ్రెస్ శ్రేణుల్లో 'కడియం' ఆందోళన

నవతెలంగాణ-వేలేరు

కాంగ్రెస్ పార్టీలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవుతున్నారనే సమాచారంతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఆందోళన మొదలైంది. మొదటి నుండి కష్టపడిన కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోతుందనే అంతర్మథనంలో కొట్టుమిట్టాడుతున్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తిసంపత్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్నిస్వాగతి స్తూనే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మొదటి నుండి కాంగ్రెస్ జెండానుమోసి కష్టపడ్డ నియోజకవర్గ, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను విస్మరిస్తారేమోనన్న ఆందోళనను వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి తన వర్గాన్ని పెంచి పోషించే వ్యక్తిత్వం ఉన్న మనిషి అనే ఆందోళనను స్పష్టంగా వ్యక్తీకరించారు. తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన సింగపురం ఇందిర మొదటిసారి 30 వేల ఓట్లతో ఓడిపోయి, మొన్న జరిగిన ఎన్నికల్లో కేవలం 3 వేల ఓట్ల తేడాతో ఓడిపోయిందని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పుంజుకునే తరుణంలో మొదటి నుండి పనిచేసిన కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను విస్మరించకుండా చూసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ హైకమాండ్ కు ఉందని గుర్తుచేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన నాయకులు కార్యకర్తలు అందరూ సింగపురం ఇందిరకు తెలుసని ఆమె ఆధ్వర్యంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో రోజురోజుకు పుంజు కుంటుందని వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని సింగపురం ఇందిరకు కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం మేరకు కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలోకి రావడానికి స్వాగతిస్తున్నామని అదే విధంగా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల, నాయకుల కష్టాలు తెలిసిన వ్యక్తి అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం మండల కాంగ్రెస్ నాయకులు కేసులపాలైన విషయాన్ని నాయకులు వ్యక్తం చేసారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మండల యువజన విభాగ అధ్యక్షులు మాజీ వేలేరు ఉపసర్పంచ్ సద్దాం హుసేన్, ఎస్సిసెల్ అధ్యక్షులు జోడుముంతల సంపత్, తెల్ల శ్రీకాంత్, మండల బిసి, ఎస్సి, ఎస్టి సెల్ నాయకులు వివిద గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కడియం నైజం బయటపడింది ...

తన జీవితకాలంలో ఎన్నడూ కాంగ్రెస్ పార్టీకి ఓటువేయలేదని పలుసందర్భాలలో తెలిపిన కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడం శోచనీయం అంటూ మండలవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. కడియం అసలు రూపం బయటపడింది పదవికాంక్ష కోసమే అంటూ జోరుగా ప్రచారం జరుగుతుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి పదవి చేపట్టి ఏమివెలగబెట్టారని ప్రజల మధ్య చర్చ జరుగుతుంది సమగ్రశిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల కష్టాలు ఎన్నడు కూడా పట్టించుకోలేదని వారి ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ఎన్నడు కృషి చేయలేదని, సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్షలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న ఉద్యోగులు ఆశతో క్రమబద్ధీకరణకు ఎదురు చూస్తున్న తరుణంలో ఇటువంటి వ్యక్తి కాంగ్రెస్‌లో చేరి రేవంత్ రెడ్డి మనసు ఎక్కడ మారుస్తారోనన్న ఆందోళనతో సమగ్ర శిక్ష ఉద్యోగుల్లో గుసగుసగా వినబడుతుంది.

సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఉద్యోగులకు ఇచ్చిన మాటను మరువకూడదనే చర్చ జరుగుతుంది.

నీటిఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి : డీపీఓ

నవతెలంగాణ-కమలాపూర్



వేసవి కాలంలో నీటిఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని డీపీఓ లక్ష్మీఆర్.రమా కాంత్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కొత్తవాడ మార్కెట్ యార్డు కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నీటిఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వెంటనే మరమ్మత్తులు అవసరమున్న చోటమరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండెబాబు, ఎంపిఓ గజ్జల విమల, పంపు ఆపరే టర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు దేవరుప్పులలో మాజీ సీఎం కేసీఆర్ పర్యటన

- బీఆర్ఎస్ శ్రేణులకు ఊపిరి ఊదేందుకే పర్యటన

నవతెలంగాణ-జనగామ

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటిసారిగా మాజీ సీఎం కేసీఆర్ జనగామ జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. జనగామ జిల్లాకు చెందిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ తీర్థంపుచ్చుకున్న తరుణంలో కేసీఆర్ జిల్లా పర్యటన అత్యంత ప్రాధాన్యతను చోటు చేసుకోనుంది. ఆదివారం ఉదయం 10:30 గంటలకు జిల్లాలోని దేవరుప్పుల మండలం ధరావత్ తండాలో నీళ్లందక ఎండిపోయిన పొలాలను కేసీఆర్ పరిశీలించనున్నారు. ఈ క్రమంలోనే జనగామ జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో పలు విషయాలను చర్చించనున్నట్లు తెలుస్తుంది. ఎండిపోయిన పంటలను పరిశీలించడంతోపాటు ఒక్కరు ఒక్కరు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ వైపు చూస్తున్న తరుణంలో మాజీ సీఎం పర్యటన పార్టీ శ్రేణులకు కొంత మేరకు ఊరట నిస్తుందని పలువురు భావిస్తున్నారు. ఏది ఏమైనా బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయాక కేసీఆర్ జిల్లా పర్యటన అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

జనగామ ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



నవతెలంగాణ-జనగామ

దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చిందు యక్షగాన కళాకారులు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ రావడం పట్ల ఆయన అనుచరులు, బంధువులు శనివారం జనగామ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రామాయణ, మహాభారతం లాంటి ప్రదర్శనలు ఇస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన అవార్డు పద్మశ్రీ రావడం పట్ల ఆయన బంధువులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనగామ ఏరియా హాస్పిటల్‌లో సమ్మయ్య రోగులను, సన్నిహితులను కలిసి ఆరోగ్య క్షేమాలు తెలుసుకున్నారు. హాస్పిటల్‌లో వైద్య సేవలు మెరుగ్గాఉన్నాయని, ప్రైవేట్ హాస్పిటల్‌లో పేదలు వేలకు వేల రూపాయలు ఖర్చుపెట్టి ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని, జనగామ హాస్పిటల్‌లో సరైన వసతులు అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఎవరు అధైర్య పడొద్దు... అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంది

నవతెలంగాణ-లింగాలఘనపురం

నియోజవర్గ ప్రజలను మోసం చేసి పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరిన మోసకారి కడియం శ్రీహరి అని, ఎవరు అధైర్య పడద్దని బీఆర్ఎస్ అండగా ఉంటుందని మండలాధ్యక్షుడు శ్రీనివాస్,జిల్లా ఎంపీపీలఫోరం అధ్యక్షురాలు చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్‌లు అన్నారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షులు బశ్వాగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ నుండి గెలిచిన కడియం శ్రీహరి పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరినందున కార్యకర్తలు ఎవరు అధైర్యపడొద్దని, కడియం శ్రీహరి ఒక స్వార్థపరుడు, తన స్వార్థం కోసం ఎంతకైనా తగించే వ్యక్తి కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీలో ఏ ఒక్క నాయకున్ని ఎదగనివ్వడు, ఒక నియంత లాగా ఉంటాడని, కడియం శ్రీహరి కి బీఆర్ఎస్ ఎంతో చేసింది, కానీ కడియం శ్రీహరి కేసీఆర్‌ను నమ్మించి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి అని, ఆనాడు చంద్రబాబు వెన్నంటి ఉండి మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్‌ను కూడా ఈ విధంగానే వెన్నుపోటు పొడిచారు. ఇప్పుడు కూడా అదే దారిలో కడియం శ్రీహరి ఉన్నారు. స్వార్థం కోసం వచ్చిన నాయకులు స్వార్థపరులు వస్తుంటారు పోతుంటారు. కానీ సరైన కార్యకర్తలు అలాగే ఉంటారు. కాబట్టి అలాంటి స్వార్థపూరితమైన రాజకీయ నాయకుల గురించి పట్టించుకోకుండా, కార్యకర్తలు అందరూ ముందుకు వెళుతూ పార్టీలో నూతన క్యాడర్‌ను పెంచుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ మహిళ నాయకులు దిశ కమిటీ సభ్యులు ఉదుగుల భాగ్యలక్ష్మి ఎంపీటీసీలు గోలి రాజిరెడ్డి, తీగల సిద్దు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్‌లు బస్వాగాని బాలమల్లేష్, సేవెళ్ళి మధు, టీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు మబ్బు కరుణాకర్, మండల యూత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి, మండల బీసీ సెల్ అధ్యక్షులు రేగు శ్రీను, యూత్ ఇంచర్చ్ దయ్యాల గణేష్, నెళ్లట్ల బీఆర్ఎస్ గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల రాహుల్ పాల్గొన్నారు.

కష్టపడిన కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం

కాంగ్రెస్‌లో మొదటినుంచి కష్టపడిన కార్యకర్తలకు భరోసా సముచిత స్థానాలు కల్పించాలని ఆ పార్టీ మండల ఇన్చార్జి సదానందం అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల ఇంచార్జ్ బూడిద సదానందం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. మొదటి నుండి కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించాలని నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరాకి సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలోయూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసర దిలీప్ రెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు లోకుంట్ల ప్రవీణ్, సీనియర్ నాయకులు నీలం మోహన్, రాజశేఖర్ జీడికల్ దేవస్థానం చైర్మన్ మూర్తి, మాజీ సర్పంచ్ విజయమనోహర్, కుందారం ఎంపిటీసి రజిత ఉపేందర్, ఎస్సి సెల్ మండలాధ్యక్షులు నర్సింగ రమేష్, యూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్, మహిళ మండలాధ్యక్షులు శ్రీలత రెడ్డి, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవరాయి రాజు, ధీకొండ రాజు తదితరులు పాల్గొన్నారు.



తండావాసుల దాహం తీర్చిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని పెదబాయి తండా గ్రామపంచాయతీలో వివాహ వేడుకలకు వచ్చిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి తండా మహిళలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఎమ్మెల్యే మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి ఒక్కరోజులోనే తాగునీటి సమస్య తీర్చడంతో తండావాసులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



బాలల అక్రమ రవాణ నిర్మూలనపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామవరం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ, మై ఛాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల అక్రమ రవాణా నిర్మూలనపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎఫ్ఎంఎం సంస్థ ఫీల్డ్ వాలంటీర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ సంరక్షణ కార్యక్రమం ద్వారా బాల్యవివాహాల నిర్మూలన బాలల అక్రమ రవాణాపై అంగన్వాడీలు, ఆశాలు, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ సంరక్షణ కార్యక్రమం ద్వారా గ్రామాన్ని అభివృద్ధి బాటలో కూడా నడిపించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

దామోదర్ అంత్యక్రియలకు హాజరైన రాష్ట్ర, జిల్లా నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల వాస్తవ్యులు సందేల దామోదర్ సిద్దిపేటలో మృతి చెందగా ఆయన మృతదేహానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కృష్ణమూర్తి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందెల బాలసిద్దులు, జిల్లా యూత్ అధ్యక్షుడు మల్యాల హరినాథ్‌లు శనివారం పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుల సభ్యులు సందెల వెంకటేష్, సందెల సతీష్ కుమార్, సందెల నాగేష్, సందెల వెంకటేష్, సందెల శ్రీధర్, సందెల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటా...

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- నీతి, నిజాయితీలు నాన్న అంతస్తులు : కడియం కావ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజకవర్గప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం ఏ నిర్ణయం తీసుకున్న తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ముక్త కంఠంతో నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ఒడిదుడుకులను ఎదుర్కొంటుందని, నాయకులు అయోమయంలో ఉన్నారని అన్నారు. అరూరి రమేష్ వద్దంటేనే కడియం కావ్యకు టికెట్ ఇచ్చారని అన్నారు. పార్టీ ఒడిదుడుకులలో ఉన్నా పోటీ చేయాలని అనుకున్నప్పటికీ ఉమ్మడి జిల్లాలో చాలా మంది నాయకులు పార్టీని వీడి ఇతర పార్టీలలో చేరుతున్నారని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలో నాయకుల సహకారంలేదని బీఆర్ఎస్ పార్టీకి పరిస్థితులు బాగాలేవని,ఎవరిని అడగకుండానే ఈనిర్ణయం తీసుకున్నామన్నారు. నియోజకవర్గ నాయకులు పెద్ద మనసుతో మమ్మల్ని క్షమించాలని కోరారు. కాంగ్రెస్ నుండి పోటీ చేయమని పిలుపు, ఏఐసిసి, పిసిసి ప్రతినిధులు వచ్చి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించగా, నియోజకవర్గ నాయకులను, కార్యకర్తలను అడిగిన తర్వాతే నిర్ణయం చెబుతానని చెప్పినట్లు పేర్కొన్నారు. అభిప్రాయం మేరకే, అందరి సహకారంతోనే ముందుకు వెళ్తానని అన్నారు. తాను పార్టీ మారముందుకే నాపై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారని, బీఆర్ఎస్ ఎవరికీ కూడా అన్యాయం చేయలేదని, తాటికొండ రాజయ్య, అరూరి రమేష్, పసునూరి దయాకర్ పార్టీ మారినప్పుడు ఎవరూ మాట్లాడలేదు, కానీ ఇప్పుడు అందరు మాట్లాడుతున్నారన్నారు. అవకాశాలు అందరికి వస్తాయని, వచ్చిన అవకాశాలను ఎలా ఉపయోగించుకున్నామనేదే ముఖ్యమన్నారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ఒక్క తప్పు కూడా చేయలేదని, ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. నన్ను ఆశీర్వదించినట్లే తన కూతురును ఆశీర్వదించాలన్నారు.



అనంతరం కడియం కావ్య మాట్లాడుతూ కడియం అంటే ఒక వ్యక్తి కాదని వ్యవస్థ అని అందరికి తెలుసునని అన్నారు. మీ అందరి అభిమానం, సహకారం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరారు. కడియంకు ఉన్న ఆస్తి నియోజకవర్గ ప్రజలే అని అన్నారు. నీతి, నిజాయితీలే అయన అంతస్తులని అన్నారు. ఇంకా పార్టీ మారక ముందుకే ఒక్కక్కరు ఏవిధంగా విమర్శిస్తున్నారో చూస్తున్నామని, ఎవరు ఎలాంటి వారు అనేది నేటితో తెలిసిపోయిందన్నారు. మీ సహకారంతో ముందుకు వస్తున్నానని ఆశీర్వదించాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-లింగాలగణపురం

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డిఎస్ఓ రోజా రాణి అన్నారు. శనివారం మండలంలోని నాగారం గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం డిఎస్ఓ రోజారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దళారీల నుండి రైతులను ఆదుకునేందుకు రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2260 రూపాయలు, సీ గ్రేడ్ ధాన్యానికి 2240 రూపాయల మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డిటి శ్రీనివాస్, ఎంపీఓ మల్లికార్జున్, ఏపిఎం శంకరయ్య, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, సీసీలు శ్రీమతి, శ్రీకాంత్ రెడ్డి వెంకటేశ్వర్లు, ఏఈఓ సౌజన్య, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

- డీఎస్ఓ రోజారాణి





ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఏ పార్టీకైనా వెళ్లొచ్చు

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడవెళ్ళి క్రిష్ణా రెడ్డి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు కష్టించి పని చేసి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే, కేవలం అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరుతున్నారని, ఏ ఒక్క రోజు స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొనని, కడియం బీఆర్ఎస్‌లోకి వచ్చినాక అనేక పదవులు అనుభవించి, వెన్నుపోటు దారుడు కడియం శ్రీహర అని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడవెళ్ళి క్రిష్టారెడ్డి వర్ణించారు. చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రిష్టారెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన తర్వాతనే పార్టీ మారాలని నాటి స్వరాష్ట్ర ఉద్యమంలో భాగంగా నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి ఉద్యమాన్ని అణిచివేసి, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిఉద్యమకారులపై కేసులు పెట్టించిన తెలంగాణ ద్రోహిగా ముద్ర వేసుకున్నారని ఆరోపించారు.బీఆర్ఎస్‌లో చేరి 2014లో కేసీఆర్ నమ్మి ఎంపీ టికెట్ ఇవ్వడమే కాకుండా, భారీ మెజార్టీతో గెలిపించుకోవడం జరిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు, ఎమ్మెల్సీగా కూడా ఇచ్చారని, మొన్నటికి మొన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూలిపోతుందని ప్రగల్భాలు పలికి, రాజీనామా చేయకుండా ఎలా వెళ్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేసి మళ్లీ ఇతర పార్టీలో వెళ్లిపోవాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగామ యాదగిరి, అరూరి స్వామి, పుట్ట బాపు రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజు, అలుగు అశోక్, రవీందర్ రెడ్డి, భీముడు, క్రాంతి, అశోక్, ప్రవీణ్, దాసు తదితరులు పాల్గొన్నారు.

భగభగ మండుతున్న ఎండలు

- 40 డిగ్రీలు నమోదు అవుతున్న ఉష్ణోగ్రత

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఏప్రిల్ మాసంలో రాక ముందే ఉష్ణోగ్రత 40 డీగ్రీల వరకు నమోదు కావడంతో మధ్యా హ్నం పూట జనం బయటికి వెళ్లడానికి జంకుతు న్నారు. ఉదయం 9 దాటిందంటే ఎండ తీవ్రతకు జనం తట్టుకోలేక పోతున్నారు. ఎండాకాలంలోనే పండుగలు, పబ్బాలు, వివాహాది శుభకార్యాలు తెలంగాణ ప్రాంతంలో ఎక్కువ ఉండటం వల్ల ప్రాముఖ్యత గల కార్యక్రమాలకే జనం హాజరవుతున్న పరిస్థితి నెలకొంది. మధ్యాహ్నం పూట బయటికి వెళ్లిన జనం వేసవి తాపానికి తట్టుకోలేక శీతల పానీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. రానున్న ఏప్రిల్, మే మాసాల్లో ఎండలు ఇంకా ఎంత ప్రమాద కరంగా ఉంటాయోనని జనం ఆందోళన చెందుతున్నారు.



కాలువ గండి పునరావృతం కాకుండా చర్యలు చేపడతాం : సీఐ శంకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

రంగాపురం కాలువకు గండి పెట్టడం వంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని పస్రా సీఐ శంకర్ అన్నారు. శనివారం మండలంలోని దుంపెల్లి గూడెం గ్రామ శివారులోని మాదిగ మాటు (యుటి) వద్ద రంగపూర్ ఛానల్‌కు గండి పడగ నీటి పారుదల శాఖ, పోలీసుల సహకారంతో గండిని ఇసుక బస్తాలు, పరదాలతో గండిని పూడ్చి సరిచేయడం జరిగింది. గండిని పూడ్చడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని సీఐ శంకర్ తెలిపారు. అంతేకాకుండా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సమస్యను సామరస్యంగా పరిష్కరించడంలో సహకరించిన రైతులను సీఐ శంకర్, ఎస్సై కమలాకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఈ హర్షద్ తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికలపై పోలీసుల వ్యూహాలు

- సరిహద్దు రాష్ట్ర పోలీస్ అధికారులు సమీక్షా సమావేశం

నవతెలంగాణ-వాజేడు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ములుగు ఎస్పీ శబరిష్ సూచనల మేరకు సరిహద్దు రాష్ట్ర పోలీస్ అధికారులతో కలిపి అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంత పోలీస్ అధికారుల సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలకు తీసుకోవాల్సిన జాగ్రతలపై చర్చించారు. అంతరాష్ట్ర చెక్‌పోస్టు ఏర్పాటు చేసి పార్లమెంట్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించుటకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్, ఎస్సై రేఖ అశోక్, వాజేడు ఎస్సై వెంకటేశ్వర రావు, పేరూరు ఎస్సై రమేష్, ఆలుబాక ఎస్సై తిరుపతి రావు, ఛత్తీస్‌ఘఢ్‌కు చెందిన తాళ్ళగూడ పోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ హుబులాల్ చంద్రకార్, భద్రకాళి పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఇన్స్పెక్టర్ సత్యవతి సహు, మహేశ్వర శంకర, సురేష్ బిన్, సబ్‌ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి పరామర్శ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన పెటిక సంఘం అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు దంతనపల్లి నరేందర్ తండ్రి బుచ్చయ్య ఇటీవలే మృతి చెందారు. శనివారం జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మృతుని దశ దిన కర్మలకు హాజరై మృతుని చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ, ములుగు జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు, పల్ల బుచ్చయ్య, జిల్లా నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, సహకార వ్యవసాయ సంఘం చైర్మన్ తోట రమేష్, ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రాంమూర్తి, మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి, తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు యాగ్గడి అర్జున్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ పూజారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఏటూరునాగారం ఎక్సైజ్‌శాఖ పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు చేపట్టారు. మంగపేట మండలంలోని నాటు సారా తయారీ, అమ్మకాలపై ఎక్సైజ్ సీఐ రామకృష్ణ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టి దాడులు చేశారు. పది లీటర్ల నాటుసారా, 900లీటర్ల చక్కర పానకాన్ని ధ్వంసం చేసినట్లు సీఐ తెలిపారు. లెంకల లక్ష్మణ్‌రావు, చల్లా శ్రీనివాస్‌పై కేసులు నమోదు చేశామన్నారు. ఎవరైనా నాటుసారాయి తయారీ చేసిన, అమ్మిన రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నవీన్, శ్రీనివాస్‌గౌడ్, వీరన్న, నాగరాజు, ప్రణయ్ పాల్గొన్నారు.



కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులుగా లోడే శ్రీనివాస్

మంగపేట : మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన లోడే శ్రీనివాస్‌ను బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శ్రీనివాస్ శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా అధ్యకుడిగా అవకాశం కల్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు, జిల్లా నాయకులు మోహనరావు, కృష్ణాకర్లకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సవాలుగా స్వీకరించి రైతుల కష్టాలను, ఎదుర్కొంటున్న సమస్యలను బీజేపీ నాయకత్వం, రాష్ట్ర కిసాన్ మోర్చ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.

ప్రధానోపాధ్యాయుడిపై వేటు

నవతెలంగాణ-మంగపేట

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గంపోనిగూడెం ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయుడు సూరటి నాగేశ్వర్ రావుపై సస్పెన్షన్ వేటుపడింది. సూరటి నాగేశ్వర్ రావు మద్యం సేవించి పాఠశాల విధులకు హాజరవుతున్నాడని అందిన ఫిర్యాదుల మేరకు విచారణ జరిపి నిజమని తేలడంతో జిల్లా విద్యాశాక అధికారి జి.పాణిని నాగేశ్వర్ రావును సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈఓ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

మాల్లురులో ఏఎస్పీ దంపతుల పూజలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హేమాచల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో శనివారం ఏఎస్పీ మహేష్ గీతే బాబా సాహెబ్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఆలయానికి వచ్చిన ఏఎస్పీ దంపతులకు ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారి నామ గోత్రాలతో పూజలు చేసి ఆలయ చరిత్రను స్థల పురాణాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పూజారులు పవన్, ఈశ్వర్ చంద్ పాల్గొన్నారు.



ఎక్సైజ్ అధికారుల దాడులు

మంగపేట : మండలంలోని కమలాపురంలో నాటుసారా స్థావరాలపై శనివారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకోవడంతో పాటు 900 లీటర్ల చక్కెర పానకం ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సిఐ ఎల్. రామకృష్ణ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE AT JANGAON
O.S.NO.143 OF 2023

Between:
Nagabandi Narsimha Rao ...Plaintiff
And
M/s. Bhavithasri Chit Funds Pvt. Ltd., & others ...Defendants

To,
D-1) M/s. Bhavithasri Chit Funds Pvt. Ltd., being represented by Its Managing Director C/o. H.No.14-1-141, 1st Floor, Opp : Southern Agencies, M.G.Road, Warangal.
D-2) M/s. Bhavithasri Chit Funds Pvt. Ltd.,, being represented by its Branch Manager-I, C/o. H.No. 2-6141, 1st Floor, Near DSP Office, Nehru Park Road, Jangaon Town and District.
D-3) M/s. Bhavithasri Chit Funds Pvt. being represented by Its Branch Manager-II, C/o. H.No. 52, 2nd Floor, Tata Motors, Jangaon Town and District.

Whereas the plaintiff has instituted teh above suit for recovery of money against you and the same is posted for your appearance on 19-04-2024 at 10-30 a.m., before the Honourable Court either in person or through advocate. Take notice that in default of your appearance on the date before mentioned, the suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/- RAMGOPAL .V
M.A.,B.L.,PGDCL & IPR
Advocate
Jangaon - 506 167
Jangaon District
Jangaon
Date:30-03-2024
Cell:9849091133

ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

నవతెలంగాణ-గార్ల



మండల కేంద్రంలో జరుగుతున్న పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మార్చి 18వ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన రెగ్యులర్ పదవతరగతి పరీక్షలు శనివారం జరిగిన సాంఘిక శాస్త్రం పరీక్షతో ప్రశాంతంగా ముగిశాయని ఎంఈవో పూల్ చంద్ వెల్లడించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన పదవతరగతి విద్యార్థులకు మండల కేంద్రంలో రెండు పది పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్ని పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరిగినట్లు తెలిపారు. పరీక్షల చివరి రోజున విద్యార్థులు పరీక్షల కేంద్రం నుండి కేరింతలు కొడుతూ బయటకు వచ్చారు.

బొడ్రాయి వార్షికోత్సవంలో పాల్గొన్న బలరాం నాయక్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సీతారామ చంద్ర స్వామి, రామలింగేశ్వర స్వామి, గ్రామదేవత బొడ్రాయి తల్లి మూడవ వార్షికోత్సవాల్లో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ శనివారం పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గప్రజలు అష్టైశ్వర్యాలతో విరజిల్లాలని, గ్రామంలో పాడి పంటలు పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, గ్రామాధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు, బండారు దయాకర్, ఉప్పరపల్లి ఎంపీటీసీ కందాల కృష్ణమూర్తి, పీసీసీ సభ్యులు దస్రునాయక్, ఇనుగుర్తి మండలాధ్యక్షుడు కూరెల్లి సతీష్, తండ రామయ్య, చాగంటి రాములు, తండ సంపత్, ఆవుల లింగయ్య, అడప రమేష్, పోగాకుల రమేష్, అరిగే విజేందర్, బైరు రాజు కుమార్, రాయబారపు భూమయ్య, పలుస వెంకన్న, నలగుర్తి ఉపేందర్, ముజ్జు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులకు అండగా ఉంటా...

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పాటుపడిన ఉద్యమకారులకు అండగా ఉంటానని, తనను గెలిపించిన కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ చేపట్టిన భరోసా తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు ఇంటికి వెళ్లి శనివారం ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అర్ధరాత్రైనా అపరాత్రైనా.. కార్యకర్తకు కష్టం వస్తే క్షణం కూడా ఆగను అన్నారు. జెండా మోసిన ప్రతి కార్యకర్తకు సరైన సమయంలో సరైన గుర్తింపు లభిస్తుందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని విధాలా నష్టపోయి పార్టీనే ప్రాణంగా జెండా మోసిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. శంతన్ రామరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే మురళీ నాయక్ అంటేనే నమ్మకం, విశ్వాసం అని అన్నారు. పార్టీ పట్ల ఎమ్మెల్యే పట్ల మాకు సంపూర్ణ విశ్వాసం ఉందని ఇదే ఊపుతో పార్లమెంట్ ఎన్నికల్లో సైతం విజయదుందుభి మోగిస్తామన్నారు. అనంతరం ఆత్మీయ పలకరింపుకై ఇంటికి వచ్చిన ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు.

ఎల్‌హెచ్‌పిఎస్ నుంచి భీమా నాయక్ సస్పెండ్

నవతెలంగాణ-మహబూబాబాద్


లంబాడీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ ఆదేశానుసారంగా, జాతీయ కమిటీ, రాష్ట్ర కమిటి తీర్మానం మేరకు ఎల్‌హెచ్‌పిఎస్ సంఘంనుండి గుగులోతు భీమా నాయక్‌ను సస్పెండ్ చేస్తున్నట్లుగా రాష్ట్ర అధ్యక్షుడు భూక్య కోట్య నాయక్, జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోతు హరి నాయక్ ప్రకటించారు. భీమా నాయక్ రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ కమిటీలతో చర్చించకుండా గతంలో తన సొంత నిర్ణయాలు తీసుకొని ఎమ్మెల్యే ఎలక్షన్‌లో కూడా ఏకపక్షంగా వ్యవహరించారన్నారు. ఇలా పలుమార్లు హెచ్చరించినా కూడా ఏ మాత్రం లెక్కచేయకుండా తాను వ్యక్తిగతంగా స్వలాభం కోసం పనిచేస్తూ, సంఘ కార్యకలాపాలను దిక్కరించి తాను టిఆర్ఎస్ పార్టీతో మమేకమై మహబూబాబాద్ కేంద్రంగా ఎంచుకొని భారీ, బహిరంగ సభకు ఏర్పాటు చేస్తాను అని ప్రకటన చేసినందుకుగాను, టిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ, సంఘ వ్యతిరేక కార్యకలాపానికి పాల్పడినందునకుగానూ అతనిని బహిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. లంబాడీ హక్కుల పోరాట సమితి సంఘంలో అన్నీ పార్టీలకు చెందిన వారు, పార్టీ కార్యకర్తలకు ఖచ్చితంగా జాతి హక్కుల కోసమే పని చేయడం కోసం సంఘంలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఎవరైనాసరే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి పార్టీలకు అనుకూలంగా తొత్తులుగా పని చేస్తే ఎంతటి వారినైనా బహిష్కరించక తప్పదని తెలిపారు.



తెలంగాణ ఉద్యమంలో వెంకన్న పాత్ర మరువలేనిది

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర సాధనలో, జిల్లా ఏర్పాటులో మొదటి నుంచి కేసీఆర్ వెంట ఉండి పోరాడిన మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న పాత్ర మరువలేనిదని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్ నాయక్, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది దర్శనం రామకృష్ణ అన్నారు. శనివారం మహబూబాబాద్‌లో సీనియర్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన మారినేని వెంకన్నను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభదశలో మహబూబాబాద్ ప్రాంతంలో టిఆర్ఎస్ నాయకులు పట్టుమని పదిమంది లేనప్పుడు విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ సాధన ఆందోళనలు చేస్తున్నప్పుడు విద్యార్థి నాయకులకు అండగా నేనున్నానంటూ ముందు వరుసలో ఉంటూ అనేక ఉద్యమాల్లో పాల్గొని ఎన్నో కేసులు సైతం ఎదుర్కొని విద్యార్థి ఉద్యమ నాయకులకు అండగా మారినేని వెంకన్న ఉన్నారని అన్నారు. అలాంటి ఉద్యమ నాయకుడు అన్ని రాజకీయ పార్టీల సహకారంతో మహబూబాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ కావడం మహబూబాబాద్ ప్రజలు, ఉద్యమకారులు హర్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారినేని కిరణ్ కుమార్ పాల్గొన్నారు.



వీరన్న కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బాలాజీపేట గ్రామపంచాయతీ పరిధిలోని తీత్రీ తండాలో డాక్టర్ బానోత్ వీరన్న తండ్రి బానోత్ బిచ్చ్య అనారోగ్యంతో మరణించడంతో శనివారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతీ రాథోడ్ బిచ్చ్య చిత్ర పటానికి పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు. వీరన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, మాజీ సర్పంచ్ వంకుడోత్ జగన్, గుగులోత్ చిరంజీవి పాల్గొన్నారు.

మంగపతిరావు వర్ధంతిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-గార్ల

ఏప్రిల్ 1న ఉదయం 8 గంటలకు స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగే సీపీఎం సీనియర్ నాయకులు ఐతపు మంగపతిరావు వర్ధంతిని జయప్రదం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్ధంతి సభకు పార్టీ జిల్లా నాయకులు హాజరు అవుతారని, సీపీఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, అనుబంధ ప్రజా సంఘాల జిల్లా, మండల నాయకులు, సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ముందస్తు జాగ్రత్తలతో మండు వేసవిని అధిగమిద్దాం

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



ముందస్తు జాగ్రత్తలతో మండు వేసవిని అధిగమిద్దాం అని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో వేసవి వడగాల్పులు, వడదెబ్బ, ముందస్తు జాగ్రత్త చర్యల జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్‌తో కలిసి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటీల్లో స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, పంచాయతీ కార్యదర్శులు స్థానిక ఏఎన్ఎంలతో సమన్వయం చేసుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వేసవిలో విద్యుత్ అవసరం అధికంగా ఉంటుంది కావున అందుకు కావలసిన చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పనులు జరిగే ప్రాంతంలో షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని గ్రామీణాభివృద్ధి అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసే పని వేళల్లో మార్పులు పరిశీలించాలన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆయా అంగన్వాడీ వేసవి వడగాల్పుల పై సిడిపిఓ, సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి ఎలాంటి కొరత లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు వడగాల్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అటవీ పరిసర ప్రాంతాల్లో వన్యప్రాణులకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా అక్కడక్కడా నీటి తొట్టెలు ఏర్పాటు చేసి నీరు నిల్వ ఉండేలా చర్యలు చేపట్టాలని అటవీశాఖాధికారులను ఆదేశించారు.

ప్రత్యేక జాగ్రత్తలతో పశువుల పెంపకాలను చేపట్టేందుకు పశువుల కాపర్లకు తగిన సూచనలను కరపత్రాల రూపంలో గ్రామాల్లో అవగాహన చేపట్టాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. ఎండతీవ్రత దృష్ట్యా ప్రమాదాల నివారణకు అగ్ని మాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింగరావు, సిపిఓ సుబ్బారావు, డిహెచ్ఎస్ఓ మరియన్న, డిపిఓ హరిప్రసాద్, అడిషనల్ డిఆర్‌డిఓ శాంతకుమారి, డిపిఓ అభిమన్యుడు, విద్యుత్ అధికారి నరేష్, ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, మహబూబాబాద్, గూడూరు అటవీ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలోని సొసైటీలో శనివారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. సొసైటీలో సభ్యత్వం కలిగిన మండలంలోని రైతాంగానికి ఈ సొసైటీలో నిర్వహించిన లావాదేవీలు, సంఘ అభివృద్ధిపై సమావేశంలో సభ్యులకు తెలియజేశారు. సొసైటీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సొసైటీ ఆడిటర్స్ రాజశేఖర్ రెడ్డి, పత్య నాయక్, పాలకవర్గ సభ్యులు, సొసైటీ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి ఈ రోజు వరకు సొసైటీ అభివృద్ధి గాని సంఘం ద్వారా రైతులకు ప్రయోజనం కలిగే విధంగా ధాన్యం కొనుగోలు, ఎరువుల అమ్మకాలు ఇతర వ్యాపారాల ద్వారా వచ్చిన లావాదేవీలను పేపర్ పూర్వకంగా, సొసైటీ ఆడిట్ చేయించడం జరిగిందని తెలిపారు. గతకొద్ది రోజులుగా బయ్యారం సొసైటీలో తప్పిదాలు జరిగాయని కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, వాటిపై సొసైటీ సభ్యులు కూలంకశంగా మీరే అర్థం చేసుకోవాలని, ఎవరు ఏంటో మీరు తెలుసుకుని మన సొసైటీ, పాలకవర్గం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వ్యక్తులను నిలదీయాల్సిన బాధ్యత సంఘ సభ్యులకు ఉందన్నారు. కావాలనే కొందరు వ్యక్తులు సొసైటీ అభివృద్ధిని జీర్ణించుకోలేక పాలకవర్గం పై చైర్మన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. మరి నిజంగానే జరిగి ఉంటే ఆధారాలతో ఆ వ్యక్తులు వచ్చి ఈ రోజు సంఘ సభ్యుల ముందు నిరూపించే వారు కదా..? ఏదో కావాలని సోషల్ మీడియాలో బదనాం చేయడం కోసం వారి సొంత ప్రయోజనాల కోసం సమాజాన్ని పక్కదారి పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, తెల్లం బిక్షం, తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేముల కళింగ రెడ్డి, గంగుల సత్యనారాయణ, గాడిదల కేతమల్లు, బండారు మల్లయ్య, నద్దునూరి యశోద, చెరుకుపల్లి నాగమణి, సీఈవో అనూష, సంఘ సభ్యులు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ పేరుతో దందా

- మద్యం షాపుల వద్ద డబ్బులు వసూలు
- ఐదుగురిపై చర్యలు

నవతెలంగాణ-మహబూబాబాద్

లోకసభ జనరల్ ఎన్నికల్లో అక్రమ మద్యం డబ్బులు నియంత్రించడం కోసం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలోని ఐదుగురు సభ్యులు అక్రమంగా మద్యం షాపుల నుండి డబ్బులు వసూలు చేసిన ఘటనలో ముగ్గురు ఉద్యోగులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయగా మరో ఇద్దరిని విధులనుంచి తొలగించినట్లు మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దీపికా రెడ్డి తెలిపారు. పూర్తి వివరాల ప్రకారం ఈ నెల 15న జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ మండలంలోతనిఖీల కోసం ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశారు. వీరు మార్చి 17 నుండి విధులు నిర్వర్తిస్తున్నారు. స్క్వాడ్ బృందంలోని సభ్యులు 20, 21న మహబూబాబాద్ చుట్టుపక్కల గ్రామాలైన నడివాడ, గడ్డిగూడెం, రెడ్యాల, సండ్రేల్లగూడెం మొదలగు గ్రామాలలోని కిరాణం షాపులలో తనిఖీలు నిర్వహించే సమయంలో కొన్ని షాపులలో మద్యం అమ్ముతుండగా ఎలక్షన్ కోడ్ ఉన్నందున మద్యం అమ్మకూడదు అయినా కూడా మద్యం ఎందుకు అమ్ముతున్నారని మాకు డబ్బులు ఇస్తే మీ మీద కేసులు కాకుండా చూస్తామని చెప్పి రెడ్యాల గ్రామంలోని మంచాల వేణు షాపు వద్ద వేణు ఫోన్ పే ద్వారా 1500 రూపాయలు తీసుకున్నారని తన స్నేహితుడు అయిన నల్లు దేవేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీం లోని ఎకే. సద్దాం హుస్సేన్, జూనియర్ అసిస్టెంట్ పలు షాపుల నుండి నగదు తీసుకుంటూ నగదు లేని చోట వారి టీంలో ఉన్న ఫోటోగ్రాఫర్ అయినా కండే వెంకటేశ్వర్లు ఫోన్‌కి ఫోన్ పే చేయించి తర్వాత అతని ఫోన్ నుండి సద్దాం హుస్సేన్ ఫోన్ పే చేయించుకుని, వారు వసూలు చేసిన మొత్తం 15,100 రూపాయల నుండి టీం లీడర్ అయిన సామ్రాజ్‌కి 10,500 రూపాయలు నగదు ఇచ్చారు.

దర్యాప్తులో భాగంగా ఈనెల 29న నిందితులు సద్దాం హుస్సేన్ జూనియర్ అసిస్టెంట్, ఐమల్ల సామ్రాజ్ ఏఈఈ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, కండె వెంకటేశ్వర్లు వీడియో గ్రాఫర్‌లను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు విధించారు. వీరితోపాటు టీంలోని సభ్యులైన హెడ్ కానిస్టేబుల్ రమేష్, గోపీలపై శాఖాపరమైన చర్యలు తీసుకొని వెంటనే విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు.

హరితహారం లక్ష్యాలను సాధించేందుకు...

ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ హరితహారంకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో హరితహారం కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2024-25 వార్షిక సంవత్సరానికి సంబంధించి ఆయా శాఖల వారీగా హరితహారం కింద నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశిస్తూ ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో సాధించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. లక్ష్యాలసాధన కోసం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ హరితహారంఅమలుతీరును పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. రోడ్లకిరువైపులా ఖాళీ ప్రదేశాల్లో నాటిన మొక్కలను గమనించి, వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో, గ్రామ పంచాయతీల్లో మొక్కలు నాటుటకు అనువైనస్థలాల ఎంపికలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ తానేశ్వర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ సురేష్, డిహెచ్ఎస్ఓ మరియన్న, డిపిఓ హరిప్రసాద్, అడిషనల్ డిఆర్‌డిఓ శాంతకుమారి, జిల్లా పంచాయతీ అధికారి అభిమన్యుడు, అటవీ డివిజనల్ అధికారి కృష్ణమాచార్య, ఎక్సైజ్ సీఐ నీరజ తదితరులు పాల్గొన్నారు.



సూరయ్యను పరామర్శించిన ఎంపీ కవిత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని దన్నసరి గ్రామానికి చెందిన బంధారపు సూరయ్య గౌడ్ ఇటీవల మరణించగా చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను శనివారం ఎంపీ కవిత ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి రంగారావు, రవీందర్ రెడ్డి, ధీకొండ వెంకన్న గౌడ్, భీమా నాయక్, రమేష్ నాయక్, భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడు మృతి

నవతెలంగాణ-మరిపెడ



తోటి మిత్రులతో కలిసి విద్యుత్ షాక్‌తో చేపలు పడుతుండగా అదే విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి అక్కడి అక్కడే మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల శివారు పాలేరు వాగులో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం తానంచర్ల రెవెన్యూ పరిధిలోని వాల్యతండ గ్రామ పంచాయతీకి చెందిన బానోతు రమేష్ (38) అదే తండాకు చెందిన తోటి మిత్రులైన తేజావత్ రంగ, మల్సూర్. సురేష్, మహేష్, చందు, యాకూబ్, మరోకరు కోట్యతండాకు చెందిన ఈరులతో కలిసి మొత్తం 8 మంది తానంచర్ల శివారు గంగమ్మ ఆలయం సమీపంలో పాలేరు వాగులో చేపల వేటకు వెళ్లారు. అక్కడ వాగులో విద్యుత్ షాక్‌తో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు రమేష్ నీటిలోని విద్యుత్ షాక్ గురై అక్కడి అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రమేష్ మృతితో వాల్యతండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కుమారస్వామి అన్నారు. మండలంలోని నమిలి గొండ గ్రామంలో శ్రీ రామ గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ఏ గ్రేడ్ రూ. 2203, సాధారణ రకం రూ.2183 పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈఓ ప్రతిభ, వీఓఏ నర్మద, ఐకేపీ అధ్యక్షురాలు రిక్కల వసంత, కార్యదర్శి కోల వనిత, కోశాధికారి పాలెపు జ్యోతి వనిత, స్వరూప, పరమేశ్వరి, మహాలక్ష్మి, పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

గార్ల : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్ అధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని మద్దివంచ, మర్రిగూడెం గ్రామాలలో మిలటరీ బలగాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్ మాట్లాడుతూ మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణ లో ఓట్లు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలంతా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, ఓటర్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కవాతులో పోలీసు, మిలటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ను ఖాళీ చేస్తాం

- డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ

పార్లమెంటుఎన్నికల అనంతరం డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని, కాంగ్రెస్ పార్టీ గేట్లుతీశామని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరికి బలరాం నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే రామచందర్ నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నియతృత్వ పాలనకొనసాగించారని ఆయన మండిపడ్డారు. వారి పాలన అంతం చేస్తూ ప్రజలు బ్రహ్మాండమైన తీర్పునిచ్చారని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఊరూరా ఉరకలేస్తుందఅన్నారు. ఈ చేరికలు కాంగ్రెస్ కండువాలు కప్పే పండుగ చేస్తాం చేస్తామన్నారు. పాతవాళ్ళు ఎవ్వరూ అనవసరంగా పరేషాన్ కాకండి.. మీరు పడిన కష్టం నాకు తెలుసు మీ వెంట నేనుంటాను అన్నారు. మీకోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు.నిరాధార విమర్శలను, అవాస్తవ ఆరోపణలను ఎక్కడికక్కడ తిప్పికొట్టలని, సోషల్ మీడియాను విరివిగా వాడుకోవాలని సూచించారు. డోర్నకల్ నియోజకవర్గంలో అనతి కాలంలోని సుమారు 15 కోట్ల రూపాయలతో అంతర్గత రోడ్లను అభివృద్ధి కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. దీన్నిచూసి సహించలేని వారు నాపై మా పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారికి తగిన గుణపాఠం పార్టీ కార్యకర్తలు చెప్పాలన్నారు. పార్టీలోకి వస్తాం అన్న వాళ్లను వద్దనకండి వారు మన పార్టీకి అవసరం అనుకుంటే ఇంటికి వెళ్ళి ఆహ్వానించాలన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి : బలరాం నాయక్

మహబూబాబాద్ పార్లమెంటునియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో కాంగ్రెస్‌ని గెలిపించుకోవాలని మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ముఖ్య కార్యకర్తలు కృషితో అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించామని పేర్కొన్నారు. బూత్ లెవల్ కేడర్ పార్టీకి గుండెకాయ లాంటి వారికోసం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అంతేగాక ఇటీవల కాలంలో జాతీయస్థాయిలో రాజకీయ పరిణామాలు వేగవంతంగా మారుతున్నాయని బిజెపి పార్టీ ఓడిపోయే దశలో ఉందని గుర్తు చేశారు. ప్రత్యక్ష పార్టీలపై ఐటి దాడులు చేస్తూ పార్టీలో చేరిన వారికి ఎలాంటి దాడులు చేయకుండా వారిని బిజెపిలోకి ఆహ్వానించడం మంచి పద్ధతి కాదన్నారు. బిజెపి మళ్లీ గెలిస్తే ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ నాయకులు అబ్జల్ పాషా, అప్సర్, గంధసిరి అంబరీష, కాలం రవీందర్ రెడ్డి, గుండగాని వేణు, డోర్నకల్ నియోజక వర్గం కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరిద్దాం

- జిల్లా జడ్జి పసుపులేటి చంద్రశేఖర ప్రసాద్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ కేసులను తక్షణమే పరిష్కరిద్దామని, సంవత్సరాల తరబడి కోర్టుకు రాకుండా తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిలను వెంటనే కోర్టులో హాజరుపరచాలని, జైల్లో మగ్గుతున్న ఖైదీలను సకాలంలో కోర్టులో హాజరుపరిచి వారి కేసులను కూడా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుందామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఇతర పోలీసు అధికారులతో జరిగిన పెండింగ్ కేసుల సత్వర పరిష్కార సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కువ మంది ముద్దాయిలుగా ఉన్న కేసులలో ఒకరిద్దరూ కోర్టుకు హాజరుకాని కారణంగా మిగిలిన వారు సంవత్సరాల తరబడి కోర్టు చుట్టూ తిరగడం వారి కేసు కూడా పెండింగ్‌లో ఉండడం జరుగుతుందని తెలిపారు. అలాజాప్యం కాకుండా చూడాలంటే మిగిలిన ముద్దాయిలను సకాలంలో కోర్టుకు హాజరుపరిచి కేసు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పోలీస్ వారు కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయు విధానం, పంచనామా రాయు విషయమై తగు సూచలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, జిల్లా కోర్టు పరిపాలనాధికారి క్రాంతి కుమార్, సూపరింటెండెంట్ అమరేందర్, జిల్లా కోర్టు పిపి చిలకమారి వెంకటేశ్వర్లు, ఫోక్సో కోర్ట్ పిపి పద్మాకర్ రెడ్డి, మహబూబాబాద్, తొర్రూరు డివిజన్ల డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్స్, స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, కోర్ట్ కానిస్టేబుల్స్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని పదవి విరమణ చేసిన ఉద్యోగులు కుటుంబం, బంధు మిత్రులతో కలిసి సుఖ సంతోషాలతో గడపటానికి రెండో ఇన్నింగ్స్ అవకాశంగా భావించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. పదవీ విరమణ పొందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్ల నారాయణ రెడ్డి, వెంకటయ్య, గోపాల్ రెడ్డిలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికి, వారిని ఘనంగా సన్మానించి, వారి కుటుంసభ్యులకు గహోపకరణాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దాదాపు 38 ఏళ్లుగా విధి నిర్వహణలో అహర్నిశలు శ్రమించి,ఉత్తమ సేవలు అందించారని కొనియాడారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని, రిటైర్మెంట్ తర్వాత వచ్చే డబ్బులను ప్రణాళిక బద్దంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా ఏ అవసరం వచ్చినా పోలీస్ శాఖ తరపున తమవంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ వేముల శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, కిరణ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత మర్కాల యాదిరెడ్డి, పదవీ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

గ్రామాలలో మంచినీటి సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే అందుకు ప్రత్యామ్నయంగా త్రాగునీరు అందించడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆర్ డబ్ల్యూఎస్, గ్రిడ్, పంచాయతి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వేసవిలో త్రాగు నీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలు, వివిధ దశలలో ఉన్న పనుల పురోగతి పై ఆర్.డబ్ల్యూ.ఎస్, గ్రిడ్, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పీ.డి.ఓ లతో గ్రామ పంచాయితీల వారీగా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ... జిల్లాలోని 241 గ్రామ పంచాయితీలలో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా గ్రామ పంచాయతి వారిగా పంచాయతి రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను మంచినీటి సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో మరమ్మత్తులలో ఉన్న బోర్లు, చేతి పంపులు, మంచినీటి పైపులైన్లు లీకేజి మరమ్మత్తులు, నూతన పైపు లైన్ల నిర్మాణానికి ప్రత్యేక అభివద్ధి నిధులు (ఎస్.డి.ఎఫ్) డి.ఎం.ఎఫ్.టి నిధుల నుండి అన్ని గ్రామ పంచాయితీలకు 3.91 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.మంచినీటి ఎద్దడి సమస్య పరిష్కారానికి పంచాయతి రాజ్, ఆర్ డబ్లుఎస్ అధికారులు అందచేసిన నివేదికలు ఆధారంగానే నిధులు మంజూరు చేశామని అన్నారు. ఎక్కడైనా మంచినీటి సరఫరాలో ఇబ్బంది వస్తే తక్షణమే తన దష్టికి తేవాలని తెలిపారు. వేసవిలో నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురైనప్పుడు ప్రత్యామ్నయ ఏర్పాట్లుతో నీటి సరఫరాకు సిద్దంగా ఉండాలని తెలిపారు. మంచినీటి వనరులు మాత్రమే కాకుండా ప్రైవేటు బోర్లు, బావుల ద్వారా గ్రామాలలో నీటిని అందించడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్రైవేటు బోర్లు, బావులు ఇతర నీటి వనరుల వివరాలు సేకరించి నివేదికలు అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర పరిస్థితులలో వాటి ద్వారా గ్రప్రజలకు నీటిని సరఫరా చేయాలని అన్నారు.

గ్రామాలలో ప్రజల అవసరాలకు ఎన్ని లీటర్ల నీరు అవసరం, గ్రామంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుల సామర్థ్యం ఎంత, ఎన్ని గంటలు బోర్లు నుండి ట్యాంకులు నింపవచ్చు, అనే అంశాలపై ప్రతి గ్రామ పంచాయితీ కార్యదర్శికి సమగ్రమైన అవగాహన ఉండాలని తెలిపారు. గ్రామాలలో మరమ్మతులు జరుగుతున్న బోర్లు, చేతి పంపులను ఏప్రిల్ 04వ తేదీ వరకు పూర్తి చేసి నివేదికలు అందచేయాలని, ఎక్కడైనా మరమ్మత్తులు పూర్తికాకపోతే అందుకు కారణాలను ఎంపిడిఓ, ఆర్ డబ్ల్యూఎస్ సిబ్బంది సంయుక్తంగా దవీకరణతో నివేదికలు అందచేయాలని ఆదేశించారు. వేసవి కాలం ముగిసేంత వరకు అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది రావొద్దని ఆయన పేర్కొన్నారు. పురోగతిలో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, మరమ్మత్తులకు వినియోగించే సామగ్రి నాణ్యత ఉండాలని తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్పీ సిఈఓ విజయలక్ష్మి, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈఈ నిర్మల, డి.పి.ఓ నారాయణరావుతో పాటు మండల ప్రత్యేక అధికారులు, ఎం.పీ.డి.ఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





ఈ సేవ కేంద్రాన్ని వినియోగించుకోవాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈ సేవ కేంద్రాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు సూచించారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈ సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసుల స్థితి, కేసు వాయిదా ఏ తేదీన వుంది అని తెలుసుకోవాలని అనుకునే వారు ఈసేవాకేంద్రంలో సంప్రదించాలని జడ్జి సూచించారు. నూతనంగా ప్రారంభించిన ఈ సేవ కేంద్రం కోర్టు న్యాయ వాదులకు కక్షిదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జడ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే.జయరాంరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ఎస్. రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల , ఏఓ అనితవాణి , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామయ్య సేవలు అభినందనీయం : కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

రామయ్య సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో పదవి విరమణ చేయుచున్న చిట్యాల ఇంచార్జి ఎంపిడిఓ రామయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ... 36 సంవత్సరాలు పాటు రామయ్య వివిద హెూదాలలో పని చేసి ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. ప్రజా సేవలో సుదీర్ఘ కాలం సేవలందించిన రామయ్య ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ, సీపీఓ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు

నవతెలంగాణ -కోల్ బెల్ట్

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎ ఐ టి యూ సి) భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో నేడు ఒక్కరోజు ట్రేడ్ యూనియన్ శిక్షణా తరగతి నిర్వహించనున్నట్లు కమిటీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి ఇల్లందు క్లబ్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మిక చట్టాలు, లేబర్ కోడ్ లు , నాయకత్వ లక్షణాలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు తదితర అంశాలపై హైదరాబాదు నుండి నాయకులు వచ్చి బ్రాంచ్ కమిటీ ట్రేడ్ యూనియన్ నాయకులకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ట్రేడ్ యూనియన్ నాయకులందరూ వినియోగించుకోవాలని కోరారు.

సీసీ రోడ్డు పోశారు..
క్యూరింగ్ చేయడం మరిచారు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని నగరంపల్లి గ్రామంలో నిర్మిస్తున్న సిసి రోడ్లు క్యూరింగ్ చేయకపోవడంతో పగుళ్లు ఏర్పడుతున్నాయి. నగరంపల్లి గ్రామానికి 30. లక్షలు తో మూడు సీసీ రోడ్లు మంజూరు అయ్యాయి. వాటిని సంబంధిత కాంట్రాక్టర్ బిట్లు బిట్లుగా సీసీ రోడ్లు పోస్తున్నారు. ఈ క్రమంలో ఎండాకాలం కావడంతో వాటికి సరైన నీళ్లు పోయకపోవడంతో పగుళ్లు ఏర్పడ్డాయి. సిసి రోడ్లు పోస్తున్న క్రమంలో సంబంధిత పి ఆర్ అధికారులు లేకుండానే సిసి రోడ్లు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం నిర్మించిన సిసి రోడ్లు భారీ వర్షాలకు దెబ్బతింటాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాక సిసి రోడ్లు నిర్మించే క్రమంలో అక్కడక్కడ పైపులు వేయవలసి ఉండగా వాటిని వేయడం లేదన్నారు. కల్వర్టులు కట్టవలసి ఉన్నచోట కూడా కల్వర్టులు నిర్మించడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. సిసి రోడ్లు నిర్మించిన వాటిపై క్యూరింగ్ చేయాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు



నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లికోటలో శనివారం వివాహ వేడుకల్లో పాల్గొని కాత్రేవుల లచ్చయ్యయాదవ్ నవతెలంగాణ విలేకరి కుమారుడుశ్రవణ్ కుమార్ శైలజలను శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శీను బాబు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంటఎంపీపీ రాణి భాయ్ రామారావు జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోట రాజబాబు, సహకార బ్యాంకు చైర్మన్ తిరుపతిరెడ్డి, కాటారం ఎంపీపీ సమ్మయ్యజిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కామెడీ శ్రీనివాసరెడ్డియూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటకంఅశోక్ వీ శ్రీనివాసరెడ్డిమండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

తాటిముంజలతో ఆరోగ్య ప్రయోజనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

వేసవి కాలంలో తాటి ముంజలు శరీరానికి పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయని వైద్యులు చెబుతున్నారు. తాటి ముంజల్లో విటమిన్స్, ఐరన్, కాల్షియం, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం, థయామిన్, రోబో ఫ్లేవిన్, నియాసిన్, బీ కాంప్లెక్స్ పుష్కలంగా లభిస్తాయని పేర్కొన్నారు. ఈ పోషకాలు అనారోగ్య సమతస్యల నుంచి కాపాడుతాయి. వీటిల్లో నీటి శాతం ఎక్కువగా ఉండడం వల్ల వడదెబ్బ తగలకుండా దోహదపడతాయిని తెలిపారు.తాటిముంజలు రక్తపోటును అదుపులో ఉంచడంతో పాటు గుండె ఆరోగ్యానికి సాయపడతాయని వైద్యులు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఏప్రిల్,మే రెండు నెలలపాటు తాటి ముంజలు లభిస్తాయి.

ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి ప్రధాన పరీక్షలు

జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.రామ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి



గత నెల 18 నుండి మార్చి 30 వరకు జరిగిన పదవ తరగతి ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారిం ఎన్ రామ్ కుమార్ తెలిపారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి, ఘనపురం మండలం లోని 3 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరంఆయన విలేకరులతో మాట్లాడుతూ.... జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 20 పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ఖపకడ్బందీగా సిసిటివి నిఘా మధ్య నిర్వహించినట్లు తెలిపారు. శనివారం జిల్లావ్యాప్తంగా సాంఘిక శాస్త్రం పరీక్షకు 3,547మంది విద్యార్థులకు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా 3536 మంది విద్యార్థులు హాజరై 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాలలో పోలీసు సహకారంతో ప్రతి పరీక్షా కేంద్ర వద్ద 144 సెక్షన్ విధించి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశంతో పరీక్ష కేంద్రాలలో పరీక్షలలో విధులు నిర్వర్తించుచున్న వ్యక్తులు ఎవరు సెల్ఫోన్ వాడకుండా నిషేధించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించినట్లు తెలిపారు. 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు కృషిచేసిన అధికారులకు అభినందనలు తెలిపారు.

అవగాహన లేని అవినీతిపరులు బీఆర్ఎస్ నాయకులు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రజాసంక్షేమంపై అవగాహన లేని అవినీతి పరులు బిఆర్ఎస్ నాయకులని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆరోపించారు.ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు కాంగ్రెస్ నాయకులపై శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.పదేళ్లుగా ప్రాధేయపడిన నేపథ్యంలో మంథని ప్రజలు సేవలందించాలని ప్రస్తుత బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంఛార్జికి 2014లో ఒక్క అవకాశం ఇస్తే వందలాది కోట్ల అవినీతి ఆస్తులు,హత్యలు,బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ మండల స్థాయి నాయకులు గొర్రెలు ఇప్పిస్తాం, దళిత బంధు ఇప్పిస్తామని అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని తెలిపారు. ప్రస్తుత పిఏసిఎస్ చైర్మన్ సొసైటీలో అవినీతి ఆరోపణలతో సంవత్సరం కాలం సస్పెన్షన్ అయినట్లుగా పేర్కొన్నారు. గల్లి నుంచి డిల్లీ దాక బిఆర్ఎస్ నాయకులకు ప్రజా సంక్షేమం పై అవగాన,శ్రద్ధ లెవ్ కానీ అక్రమ వసూళ్లు, అవినీతి, స్కామ్ లపై మాత్రం పుష్కలంగా అవగాహన ఉందన్నారు. 2007లో ఉన్న పరిస్థితి, నేటి పరిస్థితి ఏమిటో బేరీజు చేసుకోవాలని సూచించారు.ఇప్పటికైనా అవినీతిలో కూరుకుపోయిన బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బడితేల స్వరూప రాజయ్య,సింగిల్ విండో డైరెక్టర్లు రమేష్,ఇప్ప మొండయ్య,వొన్న తిరుపతి రావు పాల్గొన్నారు.

చెరువు మన్ను...చేనుకు దన్ను

పంటలకు పెట్టుబడి తక్కువ...దిగుబడి ఎక్కువ

70 శాతం ఒండ్రు, 30శాతం బంక మట్టి

నవతెలంగాణ-మల్హర్‌రావు



గత వేసవి కాలంలో చెరువుల్లో నీళ్లు ఎండిపోయినప్పుడు అందులోని మట్టిని తీసి పంట పొలాల్లో వేసుకునేవారు.ఇప్పుడు ఈ పరిస్థితిని పాటించే రైతులు తక్కువైయ్యారు.కానీ ఈ మట్టి వలన రెండు రకాల ప్రయోజనాలు కలుగుతాయని మండల వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.చెరువు మట్టిని పొలాల్లో పోసుకోవడం వలన పంట పెట్టుబడి తగ్గి అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.వర్షాలు పడ్డప్పుడు సారవంతమైన మట్టి మొత్తం వచ్చి చెరువులోకి చేరుతోంది.వేసవిలో నీళ్లు తక్కువగా ఉండడం వలన ఈ మట్టిని పూడిక తీయడం ద్వారా మళ్ళీ వచ్చే ఏడాది చెరువులో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది.ఇక చెరువు నుంచి తీసిన మట్టిని పంట పొలాల్లో వేయడం ద్వారా అపొలాలు సారవంతమవుతాయి.చెరువు మట్టి లోటును బట్టి అందులో పోషకాలు ఆధారపడి ఉంటాయి.అయితే ఇందులో ఆమ్ల,క్షార తత్వాలతోపాటు పురుగు మందులు,అవశేశాలు కూడా ఉండే అవకాశం ఉంటుంది.చెరువు మట్టి తరలించే ముందు పూడిక స్థాయి, లోతు, విస్తీర్ణం గమనించి తీయాలి.చెరువు మట్టిలోని పోషకాల స్థాయిని గుర్తించేందుకు మట్టి పరీక్షలు చేయించాలి.ఇలా కనీసం రెండు మూడేళ్లకు ఒక్కసారి పొలంలో మట్టి నింపుకోవడం ద్వారా వర్షాల వల్ల నీటి కోతకు గురైన భూములకు చికిత్స జరుగుతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.చెరువు మట్టితోపాటు, పచ్చిరొట్టె పెంచడం, పశువుల పెంట ఉపయోగించడం వంటివి చేయడం వలన భూమి గుల్లబారి నెలకు సరైన మోతాదులో పోషకాలు పెరుగుతాయని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.

సాగుకు అనుకూలం....

గ్రామాల్లో వర్షాధార చెరువులు ప్రస్తుతం అడుగంటిపోతున్నాయి.ఎండిన చెరువుల్లో 2 నుంచి 3 అడుగులు మేర పేరుకుపోయిన మట్టిని పంట పొలాల్లో వేసుకోవాలి.తరువాత ఎంబి నాగలితోపాటు రోటోవేటర్ తో కలియ దున్నాలి.ఇలా దున్నితే భూమిలో అప్పటికే ఉన్న మట్టితో ఇది కలిసిపోయి పంట సాగుకు ఇది అనుకూలంగా మారుతుంది.వర్షాలు బాగా కురిసినప్పుడు ఎత్తైన ప్రదేశాల నుంచి వర్షపు నిటితోపాటు ఇసుక,బంకమట్టి, ఒండ్రుమట్టి, వివిధ పొళ్ళల్లో కుళ్ళిన వ్యర్థాలతో కలిసి చెరువులోకి చేరుతాయి.అందులో నిరున్నంత కాలం లోపల కుళ్ళి మంచి సేంద్రియ ఏరువుగా మారుతుంది.సాధారణంగా చెరువు మట్టిలో 70 శాతం ఒండ్రు, 30 శాతం బంక మట్టి ఉంటుంది.పంటలకు అవసరమైయే నత్రజని, భాస్వరం,పోటాష్ లతోపాటు సూక్ష్మ పోషకాలు కూడా ఉంటాయి.

చెరువు మట్టితో లాభాలు...

చెరువు మట్టిని పొలాల్లో వేయడం ద్వారా పొలాన్ని ఆమ్లా, క్షార గుణాలతో తటస్థంగా మార్చుకోవచ్చు. నెల గుల్ల బారడంతోపాటు లవణాల గాఢత తగ్గుతుంది. సూక్ష్మ స్తూల,పోషకాల స్థాయితోపాటు ముఖ్యంగా నత్రజనీ స్థాయి పెరుగుతుంది. చెరువు మట్టితోపాటు సేంద్రియ ఎరువులను కూడా కలిపి పొలంలో వేసుకోవడం ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చు.చేరువు మట్టిలో సూక్ష్మ జీవులు కూడా ఎక్కువగా ఉంటాయి.ఇవి నెలలో పోషకాలను పెంచుతాయి.కరువు వర్షాభావ పరిస్థితులను సైతం ఎదుర్కొనే శక్తిని నెలకు అందిస్తోంది.మొక్కలు ఎత్తుగా ఆరోగ్యంగా పెరుగుతాయి.పంట దిగుబడి పెరుగుతుంది.

వరంగల్ ఎంపీ టికెట్ మాదిగలకే కేటాయించాలి

దళిత సంఘాల నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



వరంగల్ పార్లమెంట్ ఎంపీ టికెట్ మాదిగలకే కేటాయించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ... రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాదిగ సామాజిక వర్గ అభివద్ధి పై దష్టి సారించాలని రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న దళిత సామాజిక వర్గా అభివద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. కాగా సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దళిత సంఘాల నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించి వదిలివేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కోడెపాక సంజీవయ్య, పుల్ల ప్రేమ్ సాగర్ , రేణిగుంట్ల కొమురయ్య, , మంతెన రాజేష్, సంజీవ్, శ్రీనివాస్ , రాజమౌళి, లక్ష్మయ్య, ఉన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్

పాఠశాల పక్కనుంచి వేరే చోటుకు మార్చాలని వినతి

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బూడిద పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ ను తొలగించాలని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో కన్వీనర్ మొగిలి రాజ్ కుమార్ కోరారు. ఈ మేరకు శనివారం కాటారం మండలం విద్యుత్తు ఏఈ మేఘనాథ్ కు వినతిపత్రం సమర్పించారు. పాఠశాల ఆవరణలో ప్రాథమిక పాఠశాలతో పాటు అంగన్వాడి పాఠశాల ఉండడం, అందులోని పిల్లలు మైదానంలో ఆడుకుంటూ ఉండే ప్రాంతంలో రైతులకు సంబంధించిన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ కు కంచె కూడా లేకపోవడంతో ప్రమాదకరంగా ఉందని ఆయన వివరించారు. గతంలో విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ తీగలకు మనుషులు, పశువులు సైతం మత్యువాత పడ్డాయని, ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని వీలైనంత త్వరగా పాఠశాల నుంచి తొలగించి సురక్షిత ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కుమార్ కోరారు.

పాఠశాలలో వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో షిర్డీ సాయిబాబా ట్రస్ట్ వరంగల్ నిర్వాహకుల ఆధ్వర్యంలో శనివారం వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్ ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు మంచినీటి కోసం 25 వేల రూపాయలు విలువ గల వాటర్ ప్లాంట్ ను ట్రస్ట్ వారు ఉచితంగా ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు బ్రహ్మదేవర లలిత, యాంసాని మధులిక, శ్రీలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి, ఉపాధ్యాయులు నరసింహమూర్తి, రాచకొండ భాస్కర్, దాసరి చంద్రమౌళి, శ్రీదేవి పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బహిష్కరించడం సరికాదు

మెపా జిల్లా అధ్యక్షుడు పుట్ట తిరుపతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సిద్దిపేట జిల్లా అక్బర్ పేట, భూంపేట మండలం ఖాజీపూర్ గ్రామంలో ముదిరాజ్ లను గ్రామస్తులు బహిష్కరించడం సరైనది కాదనిమెపా భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పుట్ట తిరుపతి ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఖాజీపూర్ గ్రామంలోని ముదిరాజ్‌లను బహిష్కరించడమే కాకుండా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేసుకోవద్దని అనడం విడ్డూరంగా, హాస్యస్పదంగా ఉందన్నారు. గ్రామస్థులు ఎవరూ సహకరించవద్దని, అతిక్రమించితే 5 వేల జరిమానా గ్రామ పెద్దలు జారీ చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముదిరాజ్ లకు న్యాయం జరగకపోతే మెపా ఆధ్వర్యంలో అండదండగా ఉంటూ,వారి పక్షాన్నే నిలబడి పోరాటం చేస్తామన్నారు.

ఇన్‌ఫార్మర్ నేపంతో
వ్యక్తిని హత్య చేసిన మావోయిస్టులు

నవతెలంగాణ-మహాదేవపూర్

ఇన్ ఫార్మర్ నేపంతో వ్యక్తిని హత్య చేసి శుక్రవారంరాత్రి నడిరోడ్డుపై మావోయిస్టులు వదిలి వెళ్లారు. మహారాష్ట్ర గడిచిరోలి జిల్లా బామ్రాఘ్గాడ్ తాలూకా తాడుగావ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల మావోయిస్టులు వరుస ఎన్కౌంటర్లో గురవుతున్న నేపథ్యంలో గడ్చిరోలి జిల్లా భామ్రాగడ్ తాలూకా దామరంచ గ్రామానికి చెందిన అశోక్ తలాండీ ను మావోయిస్టులు గురువారం ఎత్తుకెళ్లారు. అతని హింసించి చంపి ఆళ్లపల్లి బామ్రాఘడ్ మెయిన్ రోడ్డు పై మతదేహాన్ని వదిలి వెళ్లారనీ తెలిపారు. కాగా మతదేహం వద్ద నక్సలైట్ లకు సంబంధించిన విషయాలు పోలీసులకు అందిస్తు ఇన్ ఫార్మర్ గా వ్యవహరించినందుకు ప్రజా కోర్టులో శిక్షించామని లెటర్ ను మావోలు వదిలి వెళ్లారు.

6

నవతెలంగాణ

హనుమకొండ

ఆదివారం | మార్చి 31, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేయడం అప్రజాస్వామికం : జక్కి



నవతెలంగాణ-వరంగల్

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయడం కోసం కుట్రలో భాగంగానే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ఏఐసీసీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ బ్యాంక్ కౌంట్లను ఫ్రీజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్ అన్నారు. శనివారం శ్రీకాంత్ విలేకరులతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని బలిపీఠం వైపు నెట్టేస్తుందని ఇష్టానుసారంగా ఆదాయపు పన్ను, సిబిఐ, ఈడీలను ఉపయోగించుకొని రాజకీయ పార్టీలపై, రాజకీయ నాయకులపై కుట్రపూరితమైన చర్యలు చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎన్నికల ముందు ఆర్థికంగా బలహీనపరచాలని చూస్తున్నారని కానీ దేశ ప్రజలుమొత్తం రాహుల్ గాంధీని ప్రధానిని చేయడం కోసం సిద్ధంగా ఉన్నారన్నారు. సుప్రీంకోర్టు ఎలక్ట్రోడ్ బాండ్లను అడిగినప్పుడు జాప్యం చేసింది బిజెపి ప్రభుత్వమేనని ఆ ఎలక్ట్రోల్ బాండ్ సమాచారంపై విచారణ జరపాలని, బిజెపి పార్టీకి వచ్చిన ఎలక్ట్రోల్ బాండ్లపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీని ఇబ్బంది పెట్టేందుకు మోడీ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

ఏసు మార్గమే సత్యమార్గము : పావుశెట్టి

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఏసు మార్గమే సత్యమార్గమని ప్రతి ఒక్కరు ఏసు మార్గాన్ని అనుస రించి ప్రపంచంలో శాంతిస్థాపనకు కృషి చేయాలని బీఆర్ఎస్ 66వ డి విజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం సెంటినరి బాప్టిస్టు చర్చ్ ఆధ్వర్యంలో బస్టాండు నుంచి హనుమ కొండ బాప్టిస్ట్ చర్చి వరకు రన్‌ఫర్ జీసెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు వీసం సురెందర్‌ఎడ్డి, దూబల భాస్కర్‌లు సంఘీ భావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రజల కోసమే జన్మించాడని అన్నారు. ప్రజలను సత్యమార్గంలో నడిపించేందుకు కృషి చేశారన్నారు. ప్రపంచదేశాలలో ఏసు మార్గమే సత్యమార్గం నమ్మి ఆయనను స్మరించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాన్సన్, సంఘ పెద్దలు ఇమ్మడి సుధాకర్, బోడ యుగంధర్, సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మేకల సదానందం, జన్ను సదానందం, జన్ను చేరాలు, మట్టెడ సురేందర్, జూపాక నాగరాజు, మేకల విలి యం, బిగుళ్ల ఇమ్మనుయేల్, మేకల సిద్దార్థ, అరెపల్లి శాంతి కిరణ్, బిగుళ్ల ప్రేమ్, మేకల రాజు, మేకల భారత్, జన్ను సురేందర్, మేకల కరుణాకర్, మేకల శ్రీకాంత్, బోడ క్రాంతి, మేకల ట్వింకిలు, తాళ్ల కమల్, బోడ విశాల్, మేకల భారత్ బాలు, జన్ను పెద్ద పులి స్వరాజ్,జయాశీల్, మేకల అఖిల్, జన్ను స్వాగత్, స్త్రీల సమాజం పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నియోజకవర్గస్థాయి సదస్సును జయప్రదం చేయండి

ఎంఎస్పీ నియోజకవర్గ ఇంచార్జీ మహేందర్‌మాదిగ



నవతెలంగాణ-వరంగల్

ఫిబ్రవరి 2న వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో జరిగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశాన్ని కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి, మహబూబాబాద్ జిల్లా ఇంఛార్జి బిర్రు మహేందర్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ, ఉపకులాల ప్రజలు విద్య, ఉద్యోగ, రాజకీయ, సంక్షేమ రంగాలలో అభివృద్ధి చెందాలంటే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలని గత 30 సంవత్సరాలుగా మంద కృష్ణమాదిగ పోరాటం చేయడం జరుగుతుంది మాదిగ దండోరా ఉద్యమం కేవలం మాదిగ ఉపకులాల ప్రజల కొరకై ఏర్పడిన సంఘం అయినప్పటికీ సబ్బండ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు సాధించి పెట్టిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌ది అన్నారు. ఈనెల 2 న వర్ధన్నపేటలో జరుగు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సన్నాహక సదస్సుకు మంద కష్ణమాదిగ హాజరవుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎంఎస్పీ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల నారాయణ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మన్న మాదిగ, గోలి సుధాకర్ మాదిగ, ఎంఎస్పీ హన్మ కొండ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి, దండోరా నాయకులు శ్రీనివాస్ ఏకలవ్య, బిర్రు శ్రీను, నందనం బాబు, సింగారపు చెన్నమల్లు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి

● జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి



నవతెలంగాణ-నర్సంపేట

స్థానిక నర్సంపేట జయముఖీ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవరణలో శనివారం నెహ్రూ యువకేంద్ర వరంగల్, జాతీయ సేవా పథ కం (ఎన్ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ (ఎన్‌వైఎల్‌పీ) 2024 కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా అడిషనల్ కలెక్టర్ జ్యోతి జి.సంధ్యారాణి కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈకార్యక్రమానికి జిల్లా యువజన అధికారి అన్వేష్ చింతల అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యారాణి మాట్లాడుతూ యువత నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సమస్యల పట్ల ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, దేశ నాయకులను స్ఫూర్తిగా తీసుకొని సమాజాభి వృద్ధికి తోడుపాటున అందించాలని పిలుపునిచ్చారు. జాతీయ సాంకేతిక శిక్షణ కళాశాల (నిట్) ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ మాట్లాడుతూ మనిషి అజ్ఞానం నుండి విజ్ఞానం వైపునకు విజ్ఞానం నుండి శాస్త్ర సాంకేతిక రంగాల వైపు పరిగెడుతున్న క్రమంలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకొని, నూతన ఆవిష్కరణలకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ ఏం భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు యువత అప్రమత్తంగా ఉండి సరైన సమయంలో స్పందించి, సహాయ చర్యలు చేపట్టడానికి బాధితులకు తోడ్పాటు అందించాలని, ప్రమాదాలు తలెత్తినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. వరంగల్ డీఎస్‌సీ డీవో / స్వీప్ నోడల్ ఆఫీసర్ పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మీ హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగం, చట్టాలపై మెరుగైన అవగాహన పెంచుకొని సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని, దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఓటు కీలకమని, డబ్బుకు, మద్యానికి ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు.

ఓటు ప్రాముఖ్యత ను విద్యార్థులు తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి తెలిపారు. ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి తెలిపారు. అనంతరం నిర్వహించిన నైబర్హుడ్ మాక్ పార్లమెంట్లో నిరుద్యోగము, పేదరికము, బాలల సమస్యలు, అవినీతి అనే అంశాల పైన యువతి యువకులు వారి అభిప్రాయాలను డిబేట్ రూపంలో పంచుకోవడం జరిగింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నర్సంపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కష్ణవేణి, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, ప్రోగ్రాం ఆర్గనైజర్లు వెల్దండి సురేష్, గాలి బిక్షపతి , రాజేందర్, కళాశాల యాజమాన్యం శ్రీ శంకర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జానకి, వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస రావు, అకాడమీ డీన్ హమీద్ పాషా, ప్రోగ్రాం ఆఫీసర్ సతీష్, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నవతెలంగాణ-హనుమకొండ

ఇంటర్నేషనల్ 303 పరిధిలోని డిస్టిక్ వాకర్స్ అసోసియేషన్ నూ తన కార్యవర్గాన్ని తడక కుమార్ స్వామి గౌడ్ శనివారం హన్మకొం డలో ని ఏకశిలా పార్కు వాకర్స్ సమక్షంలో ప్రకటించారు. నూతన కార్యవర్గం అధ్యక్షునిగా పచ్చిమట్ల ఎల్లగౌడ్, ఉపాధ్యక్షులుగా గిరిజ, సెక్రటరీగా కస్తూరి రాజు, జాయింట్ సెక్రటరీగా రవీందర్‌రావు, కోశాధికారిగా వెంక టలక్ష్మి, ఈసి మెంబర్‌గా బి.కుమారస్వామి, ఉపేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనికి గౌరవ అధ్యక్షుడుగా తడక కుమారస్వామి గౌడ్ సలహాదారుడుగా చింతం సారంగపాణిలు నియమితులయ్యారు.



స్కాలర్‌షిప్‌లను ప్రకటించిన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏప్రిల్ 2024 అడ్మిషన్ల కోసం ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్‌లను ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ ప్రకటించింది. శనివారం హన్మకొండ అంబేద్కర్ సెంటర్లోని వారి బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రీజినల్ సేల్స్ హెడ్ భరత్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఉన్న ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ వైద్యులు, ఇంజనీర్లు కావాలనే తమ కలలను సహకారం చేసుకునేందుకు వేలుగా 2024 ఏప్రిల్ లో ప్రారంభం కానున్న తమ కొత్త సెషన్ ప్రారంభానికి ముందు విద్యార్థుల కోసం వివిధ స్కాలర్షిప్‌లను ప్రకటిస్తున్నామని తెలిపారు. అడ్మిషన్ కమ్స్ స్కాలర్షిప్ టెస్ట్ ద్వారా మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశానికి 90 శాతం వరకు స్కాలర్షిప్ ను అందిస్తున్నామన్నారు. దానితోపాటు అమరవీరుల పిల్లలకు, రక్షణ సిబ్బంది, తీవ్రవాదప్రభావిత వ్యక్తుల పిల్లలకు ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నామన్నారు. ఈ స్కాలర్షిప్ ల ద్వారా 2014 నుండి ఇప్పటివరకు 75,000 మంది విద్యార్థులు ప్రయోజనం పొందారని వారు తెలిపారు. ఇటీవల జరిగిన జెఈఈ మెయిన్స్ 2024లో 41,263 మంది విద్యార్థులు పరీక్షలో అర్హత సాధించారని తెలిపారు. ఆకాష్ సంస్థ గత 35 సంవత్సరాలుగా జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించడంతోపాటు



అనేకమందిని డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దిన చరిత్ర ఉందని వారు తెలిపారు. 315 కేంద్రాల ద్వారా నాలుగు లక్షల విద్యార్థులతో నడుస్తున్న ఆకాష్ విద్యాసంస్థలు వారం వారం ఏఐటిఎస్ ఎగ్జామ్ నిర్వహించి ఆలిండియా స్థాయిలో విద్యార్థులను ప్రతిభవంతులుగా తయారు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ అమిత్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్ రామవతు లక్ష్మణ్ బ్రాంచ్ మేనేజర్ నాగారాజు తదితరులు పాల్గొన్నారు.